

2లో...

## ఓటర్ నమోదు ప్రక్రియ పూర్తి చేయాలి

ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ బి.బాలమాయదేవి

నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 23, డిసెంబర్ 2022 16 పేజీలు





2 లో..

ఉమ్మడి జిల్లా మీదుగా..

# జాతీయ రహదారి

930టి నెంబర్ ఖరారు

వలిగొండ జంక్షన్ నుండి తొర్రూర్ వరకు

10 మీటర్ల వెడల్పుతో రెండు లైన్ల విస్తరణ

రూ.549 కోట్లు మంజూరు

**తిరుమలగిరి, ప్రభాతవార్త :** ఉమ్మడి నల్లగొండ జిల్లా మీదుగా మరో జాతీయ రహదారి మంజూరైంది. హైద్రాబాద్, ఔటర్ రింగ్‌రోడ్డు, గౌరెల్లి నుండి భద్రాద్రి కొత్తగూడెం వరకు డబల్ రోడ్డులను విస్తరించేందుకు కేంద్రం భారత్‌మాల యోజన కింద జాతీయరహదారిగా ఎంపిక చేసింది. యాదాద్రి, సూర్యాపేట, మహబూబ్‌నగర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలను కలుపుతూ సుమారు 234 కిలోమీటర్లు ఉన్న ఈ రోడ్డులో ఆర్అండ్‌బి నుండి జాతీయ రహదారుల శాఖ కిందకు మార్చి సుమారు రూ.2వేల కోట్ల అంచనా వ్యయంతో విస్తరణ చేసింది.



## కేసులు పెండింగ్‌లో ఉండకుండా చూసుకోవాలి

సూర్యాపేట జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్



2లో...

విధుల పట్ల అలసత్వం ప్రదర్శిస్తే

## ఉపేక్షించబోము

జాయింట్ కలెక్టర్ దీపక్ తివారి

గుండాల, డిసెంబర్ 22 ప్రభాతవార్త : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమలులో నిర్లక్ష్యం వహిస్తే బాధ్యులపై చర్యలు తప్పవని జిల్లా అదనపు జాయింట్ కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. గురువారం ఆయన



ప్రభుత్వ పాఠశాలలకు..

# మహర్దశ

ప్రైమ్ మినిస్టర్ స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా పథకం కింద పాఠశాలల ఎంపిక

ఒక్కొక్క పాఠశాలకు రూ. 46 లక్షలు మంజూరు



2లో...

**నడిగూడెం, ప్రభాతవార్త :** నూతన విద్యావిధానంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికై కేంద్ర ప్రభుత్వం వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి నాణ్యమైన విద్యను అందించేందుకు కార్పోరేట్ పాఠశాలలను తలదన్నే విధంగా ప్రభుత్వ పాఠశాలలను తయారు చేసేందుకు ఒకడుగు ముందుకేసి కేంద్ర ప్రభుత్వం ప్రైమ్ మినిస్టర్ స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా అనే కొత్త పథకాన్ని ప్రారంభించింది. ఈ ఏడాది సెప్టెంబర్‌లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో ఈ పథకం అమలుకై నిర్ణయం తీసుకుని నిర్ణయించారు.

బాధ్యతాయుతమైన పౌరులను తయారు చేసేందుకు ఆధునిక విద్యాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కంకణం కట్టుకుని పథకాన్ని ప్రారంభించింది. ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ కల్పించేందుకు అన్ని సౌకర్యాలను కల్పించి కార్పోరేట్ తరహాలో తీర్చిదిద్దేందుకు పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేస్తుంది. డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ ఎడు ్యకేషన్ ప్రోగ్రాం(యుడైస్) ఆధారంగా కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలను ఎంపిక చేసింది. ఈ పథకం కింద దేశవ్యాప్తంగా 14,597 పాఠశాలలను కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసి ఒక్కొక్క పాఠశాలకు ప్రతి సంవత్సరం రూ. 46 లక్షలు అభివృద్ధికి ఖర్చు చేసేలా నిధులు మంజూరు చేసింది. ఎంపిక చేసిన పాఠశాలల అభివృద్ధికి ప్రాజెక్టును రూపొందించి రూ. 27360 కోట్లు కేంద్ర ప్రభుత్వం కేటాయించింది. ఈ క్రమంలో ఎంతో మంది విద్యార్థులు లబ్ది పొందే అవకాశం కలిగింది. 2022-23 విద్యా సంవత్సరం నుండి 2026-27 విద్యా సంవత్సరం వరకు ఐదు విద్యా సంవత్సరాలు కేంద్ర ప్రభుత్వం కేటాయించిన నిధులతో పాఠశాలలను అభివృద్ధిపర్చనున్నారు. యుడైస్ వివరాల ఆధారంగా పాఠశాలలను పిఎం స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా పథకం కింద ఎంపిక చేసిన నేపథ్యంలో వివరాలను జిల్లా స్థాయి కమిటీ పరిశీలన చేస్తుంది. ఆయా పాఠశాలలో సదుపాయాలను గుర్తించి

## ఉమ్మడి జిల్లా మీదుగా జాతీయ రహదారి

**(మొదటి పేజీ తరువాయి..)**

**జాతీయ నెంబర్ 930టి నెంబర్ కేటాయింపు ....**

గౌరెల్లి జంక్షన్ నుండి భద్రాద్రి కొత్తగూడెం వరకు జాతీయ రహదారి నేషనల్ హైవే అథారిటీ అధికారులు 930టి నెంబర్ కేటాయించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో వలిగొండ జంక్షన్ నుండి తొర్రూర్ వరకు 69 కిలోమీటర్లమేర ఈ రోడ్డు విస్తరించనుంది. దీనిని ఫేస్ -1 కింద అభివృద్ధి చేసేందుకు రూ.549 కోట్లు మంజూరయ్యాయి. ఇప్పటికే టెండర్లు పూర్తయ్యాయి. విడిపి ప్రాజెక్ట్ ఈ టెండర్‌ను దక్కించుకుంది. పనులు త్వరలో ప్రారంభంకానున్నట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం వలిగొండ నుండి తొర్రూర్ వరకు 7 మీటర్ల వెడల్పుతో ఉన్న ఈ బిటి రోడ్డును 10 మీటర్ల వెడల్పుతో నిర్మించనున్నారు. బ్రిడ్జిలు, కల్వర్టులు నిర్మించే స్థలాలను కూడా గుర్తించారు. గ్రామాలలో సర్వీస్ రోడ్లు ఉన్న చోట రోడ్డుకు ఇరువైపులా మరో 7 మీటర్ల వెడల్పు చొప్పున నిర్మించనున్నారు. తిరుమలగిరి మండలం అనంతారం -బిక్కేరు వాగుపై హైలెవల్ బ్రిడ్జి నిర్మించనున్నారు. ఇందుకు సంబంధించి మార్కింగ్, ఫాయిల్ టెస్టింగ్ కూడా పూర్తి చేశారు. ఈ రహదారి పూర్తయితే ఛత్తీస్‌ఘడ్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకుదూరభారం తగ్గనుంది. అలాగే ఇప్పటికే వలిగొండ-తొర్రూర్ రహదారిపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి ప్రయాణీ కులు, వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. రోడ్డు నిర్మాణ పనులు పూర్తయితే ప్రయాణం సాఫీగా జరుగుతుంది.

**తిరుమలగిరిలో తప్పని అండర్‌పాస్...**

వలిగొండ- తొర్రూర్ రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా తిరుమలగిరి మండలకేంద్రంలో తెలంగాణ చౌరస్తా వద్ద ఫ్లైఓవర్ నిర్మాణం జరుగుతుందని తెలంగాణ చౌరస్తా వద్ద ఫ్లై ఓవర్ తప్పదన్నారు. ఇప్పటికే అగ్రిమెంట్ పూర్తి చేసు కొని పనులు ప్రారంభమవుతున్నాయన్నారు. చౌళ్ల రామారం- బొడ్డుగూడెం మద్య టోల్‌గేట్ ...అడ్డగూడూరు మండలం చనౌళ్ల రామారం- బొడ్డుగూడెం మద్య టోల్‌గేట్ నిర్మించే స్థలాన్ని గుర్తించారు. టోల్‌గేట్ నిరా ్మణం వలన భూమలు కోల్పోతున్న వారికి నష్ట పరిహారం అందుతుందని తెలిపారు.

**అగ్రిమెంట్ పూర్తి...**

**టి.శరత్‌చంద్ర, ఏఈఈ, నేషనల్ హైవే, హైద్రాబాద్**



69.12 కిలోమీటర్ల వలిగొండ- తొర్రూర్ ల్యాండ్ సర్వే పూర్తయిందని,రోడ్డు నిర్మాణానికి రూ.549 కోట్లు మంజూరయ్యాయని విడిపి ప్రాజెక్ట్ ఈ టెండర్లను స్వాధీనం చేసుకుందన్నారు. తిరుమలగిరి చౌరస్తా జంక్షన్ వద్ద ల్యాండ్ అకేషన్ అవసరం ఉంటుందని, ల్యాండ్ అవసరం ఉన్నచోట బాధితులకు నష్టపరిహారం చెల్లిస్తామని తెలిపారు. తిరుమలగిరి క్రాస్ రోడ్డు వద్ద ఫ్లైఓవర్ ఉంటుందని చెప్పారు. కొన్నిచోట్ల భూసేకరణ జరిగిందని, ఇంక కొన్నిచోట్ల భూసేకరణ చేయాల్సి ఉందని చెప్పారు.

# గడువులోపు ఓటర్ నమోదు ప్రక్రియ పూర్తి చేయాలి

**ఎలెక్టోరల్ రోల్ అబ్జర్వర్ బి.బాలమాయదేవి**

ప్రభాతవార్త ప్రతినిధి సూర్యాపేట

జిల్లాలో ఓటర్ నమోదు ప్రక్రియలో వేగం పెంచాలని ఎలెక్టోరల్ రోల్ అబ్జర్వర్ బి.బాల మాయదేవి సూచించారు.గురువారం కలెక్టరేట్ నందు అదనపు కలెక్టర్ యస్.మోహన్‌రావు తో కలసి నాలుగు నియోజకవర్గలలో ఓటర్ నమోదు దరఖాస్తులు అలాగే అభ్యంతరాలు తక్కువగా ఉన్నందున ఈనెల 26 లోపు పూర్తి చేయాలని పేర్కొన్నారు. జిల్లాలో ఓటర్ జనాభా నిష్పత్తి 720 ఉండగా తుంగతుర్తి నియోజకవర్గంలో 741 ఉన్నదని పూర్తిస్థాయి పరిశీలన చేసి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో నాలుగు నియోజకవర్గాలలో ఇప్పటివరకు అందిన దరఖాస్తులు 36632 కాగా అందులో 32 666 దరఖాస్తులను పరిశీలించడం జరిగిందని మిగిలిన 3966 దరఖాస్తులను ఈనెల 26లోపు పరిష్కరించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ యస్. మోహన్ రావు వివరించారు.ఫారం 6బి ద్వారా 913800 ఓటర్లకు గాను 812375



ఓట్లకు ఆధార్ లింకేజ్ పూర్తి చేయడం జరిగిందని మిగతా 101425 ఓట్లకు త్వరలో పూర్తి చేయడం జరుగుతుందని వచ్చే జనవరి5న ఓటర్ లిస్ట్ ఫైనల్ పబ్లికేషన్ జిల్లాలో విడుదల చేయడం జరుగుతుందని వివరించారు. అనంతరం ఈఆర్‌ఓలతో సూపర్ చెక్ ఫారం లపై సమీక్షించారు. ఈ సమావేశంలో ఆర్డీఓలు సూర్యాపేట రాజేంద్రకుమార్, కోదాడ కిషోర్‌కుమార్, హుజూర్‌నగర్ వెంకారెడ్డి, తాహశీల్దార్లు,ఎలక్షన్ డిటిలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విధులపట్ల అలసత్వం ప్రదర్శిస్తే ఉపేక్షించబోము

**(మొదటి పేజీ తరువాయి..)**

గుండాల మండలంలోని పెద్దపడిశాల, గుండాల మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖి చేసి పరిసరాలను పరిశీలించారు. ప్రభుత్వం మనఊరు, మనబడి కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ప్రతీ మండలం నుండి రెండు పాఠశాలల చొప్పున 34 పాఠశాలలను మోడల్ స్కూళ్లుగా ఎంపిక చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మేజర్, మైనర్ పనులకు సంబందించి కిచెన్ షెడ్స్, టాయిలెట్స్, వాష్ రూంలు, కాంపౌండ్ వాల్ ఏర్పాటుతో పాటు మంచినీటి వసతి, డోర్లు, కిటికీలు మార్చడంతో పాటు ఫ్లోరింగ్ తదితర పనులను చేపట్టాలని, వీటిని ఈ నెలఖరులోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మన ఊరు మనబడి కార్యక్రమాన్ని అధికారులు అంకితభావంతో పనిచేయాలన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, ఎస్ఎంసి సభ్యులు ఈ కార్యక్రమంపై ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. విద్యార్థులకు మౌళిక సదుపాయాలు కల్పించడంలో భాగంగానే మన ఊరు మనబడి కార్యక్రమం చేపట్టిందని ఈ అవకాశాన్ని ప్రజా ప్రతినిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి, ఎండిఓ శ్రీనివాస్‌రావు, ఎంఈఓ శ్రీధర్, పంచాయతీ ఏఈ దామోదర్, ప్రధానోపాధ్యాయులు ఏ.మాధవరెడ్డి, అండెం శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ చిందం వరలక్ష్మి ప్రకాష్, ఎస్ఎంసి చైర్మన్‌లు, కమిటి సభ్యులు తదిరతులు పాల్గొన్నారు.

# అత్యుత్తమ ఫలితాలు వచ్చేవిదంగా కృషి చేయాలి

**-ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు**

భద్రాచలం, ప్రభాతవార్త :

గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుపబడుతున్న ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థిని, విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి ఈ సంవత్సరం 10వ తరగతిలో అత్యుత్తమ ఫలితాలు వచ్చే విదంగా ప్రణాళికలు, రూపొందించుకుని విద్యార్థిని, విద్యార్థులను సంసిద్ధం చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అదికారి గౌతమ్‌పోట్రు సంబంధిత అధికారులకు ఆదేశించారు. గురువారం ఐటిడిఏ కాన్ఫరెన్స్ హాల్‌లో సంబందిత విద్యకు సంబందించిన అధికారులతో 10వ తరగతి సిలబస్ నిర్వహణపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 10వ తరగతి సంబంధించిన సిలబస్ ఈ నెల 31 వరకు పూర్త య్యే విధంగా చూడాలని, వచ్చే సంవత్సరం జనవరి మొదటి వారంలో 10వ తరగతి చదువుతన్న విద్యార్థిని, విద్యార్ధులకు వారి విద్యాభోధన సక్రమంగా నడవడానికి స్పెషల్ యాక్షన్ ప్లాన్ 60 రోజుల ప్రణాళిక ఇంప్లిమెంట్ చేయాలని అన్నారు. దీనిలో బాగంగా విద్యార్ధిని, విద్యార్థులకు స్టడీ మెటీరియల్ సక్రమంగా సరఫరా చేయాలని, తప్పనిసరిగా మూడుసార్లు మోడల్ గ్రాంట్ టెస్ట్ నిర్వహిం చాలని, అనంతరం ఫ్రీ ఫైనల్ పరీక్షలు పెట్టాలని అన్నారు. ఇటీవల 10వ తరగతి పరీక్షలకు ఎస్ ఏ1,ఏ గ్రేడ్ ఆధారంగా వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక భోధన, ప్రతి స్కూల్‌లో నిర్వహించి, జీపీఏ గ్రేడ్ పాయింట్‌ల ఆధారంగా యావరేజ్ 10/10 టార్గెట్ ఇచ్చి, ఏ1,ఏ2 విద్యార్థుల మీద ఫోకస్ చేసి 10/10 సాధన కొరకు సంబంధిత ప్రధానోపాధ్యాయులు, సబ్జెక్ట్ టీచర్లు కృషి చేయాలని ఆయన తెలుపుతూ త్వరలో సబ్జెక్ట్ టీచర్లకు ఓరియంటేషన్ శిక్షణ ఇవ్వడానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని డీడీ ట్రైబల్ వెల్ఫేర్‌కు ఆదేశించారు డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని రమాదేవీ, ఏసీఎంవో రమణయ్య, అసిస్టెంట్ ఏసీఎంవో బావసింగ్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ

**(మొదటి పేజీ తరువాయి..)**

ఆన్‌లైన్‌లో ప్రొఫార్మాలను నింపి పంపేలా చర్యలు చేపట్టింది. అధికారులు సదరు పనుల్లో ఉన్నారు. స్వంత భవనం, విద్యార్థుల సంఖ్య, తాగు నీరు, మరుగుదొడ్ల సౌకర్యం, సరిపడా ఉపాధ్యాయులు, గ్రంథాలయం, వివాదాలకు తావు లేని పాఠశాలలను మొదటి విడతలో గుర్తించారు. ఈ పథకం కింద ఎంపిక చేసిన పాఠశాలల్లో ఎన్నో సౌకర్యాలు సమకూరనున్నాయి. క్రీడలకు ప్రోత్సాహం, కంప్యూటర్ విద్య, వృత్తి విద్యా కోర్సులు, సోలార్ విద్యుత్, స్వచ్ఛమైన నీరు అందించడం, డిజిటల్ గ్రంథాలయం ఏర్పాటు చేయడం, విద్యార్థుల ఆరోగ్యం విషయంలో ప్రత్యేక దృష్టిసారించడం తదితర సౌకర్యాలు సమకూరనున్నాయి. ఈ క్రమంలోనే సంవత్సరానికి ఒక్కొక్క పాఠశాలకు రూ. 46 లక్షలు మంజూరు చేసింది. దీంతో ప్రభుత్వ పాఠశాలలు మరింత అభివృద్ధి చెంది అగ్రభాగాన నిలవనున్నాయి. దీనికి తోడు రాష్ట్ర ప్రభుత్వం కూడా పాఠశాలల అభివృద్ధిలో భాగంగా మన ఊరు మన బడి పథకాన్ని ప్రవేశపెట్టి మొదటి విడతగా ఎంపికైన పాఠశాలల అభివృద్ధికి గాను నిధులు కేటాయించిన సంగతి తెలిసిందే. పథకం అమలు జరుగుతుంది. ఈ పథకానికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకం తోడు కావడంతో పాఠశాలలు మరింత అభివృద్ధి చెందడంతో పాటు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందనుంది. ఈ పథకం ప్రవేశపెట్టడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## కేసులు పెండింగ్‌లో ఉండకుండా చూసుకోవాలి

**: ఎస్పీ రాజేంద్రప్రసాద్**

**నడిగూడెం, డిసెంబర్ 22 ప్రభాతవార్త**

ఫిర్యాధులపై వెంటనే స్పందించి కేసులు పెండింగ్‌లో ఉండకుండా చూసుకోవాలని జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్ ఆదేశించారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. పోలీస్ విధులు సమర్ధవంతంగా నిర్వహించినప్పుడే పోలీస్ సేవలు వేగంగా ప్రజలకు అందుతాయన్నారు. టీమ్ వర్క్‌తో ముందుకు సాగితే అనుకున్న విజయాలను సాధించవచ్చన్నారు. గ్రామాల్లో సామాజిక రుగ్మతలు, అసాంఘిక కార్యక్రమాలపై చర్యల్లో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాలను ఎప్పటికప్పుడు సందర్శిస్తూ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సిసి కెమెరాలను ఏర్పాటు చేయించాలన్నారు. రోడ్డు భద్రతా చర్యలను చేపట్టి ప్రమాదాలను నియంత్రించేందుకు కృషి చేయాలన్నారు. ప్రజలకు పోలీస్ సేవలను సత్వరంగా అందించేందుకు రాష్ట్ర డిజిపి మహేందర్‌రెడ్డి అత్యాధునిక సాంకేతికతను పోలీస్‌లకు అందించారన్నారు. మండల పరిధిలో నమోదవుతున్న నేరాలు, ఫిర్యాధుల తీరుతెన్నులు, కేసుల స్థితిగతులు పరిశీలించారు. గ్రామ రిజిస్టర్లు, హిస్టరీ షీట్స్, రౌడీ షీట్స్, సస్పెక్ట్ షీట్స్. సిసి కెమెరాల పనితీరు, ఎస్‌హెచ్‌వో విధులు తదితర అంశాలను ఆయన పరిశీలించారు. ఎస్పీ రాజేంద్రప్రసాద్‌కు డిఎస్పీ వెంకటేశ్వరరెడ్డి, సిఐ ఆంజనేయులు స్వాగతం పలికారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. పోలీస్ పరేడ్, సిబ్బంది టర్నవుట్, కిట్‌లను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచి ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, నాగారం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజేష్, ఎస్ఐ ఎం. ఏడుకొండలు, రవీందర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ మేధావి శ్రీనివాస రామానుజన్

ఖమ్మం విద్యా విభాగం ప్రభాతవార్త :

ప్రపంచ మేధావి శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకుని వీడివోస్ కాలనీలో గల తెలంగాణ నారాయణ పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మన జీవితం-గణితం ప్రభావం అంశంపై ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనకు ముఖ్య అతిధిగాపాఠశాల డైరెక్టర్లు గన్నవరపు చంద్రశేఖర్, కొదుమురూ నాగ పవన్‌లు హాజరై ప్రదర్శన ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. గణితం మన జీవితంలో ఎంతో ముఖ్య పాత్రవహిస్తుందని, దానిని మన జీవితం నుండి విడదీయలేమని అన్నారు. విద్యార్థులు రామానుజాన్ని స్ఫూర్తిగా తీసుకుని గణితం పట్ల మక్కువ చూపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నరేంద్రవర్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రెజోనెన్స్‌లో జాతీయ గణిత దినోత్సవం

ఖమ్మం విద్యా విభాగం ప్రభాతవార్త:

రెజొనెన్స్ ఇన్ఫో, సర్వజ్ఞ, ఎస్‌విఎం రెజొనెన్స్ శ్రీనగర్ కాలనీ విద్యా సంస్థలలో జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్లుఆర్‌వి నాగేంద్రకుమార్, కొండ శ్రీధర్‌రావు, నీలిమ మాథ్స్ ఎక్స్పోను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గణితం ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలోపాఠశాలల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు షూ పంపిణీ

**చింతపల్లి డిసెంబర్ 22 ప్రభాతవార్త**

చింతపల్లి మండలపరిధిలోని తక్కెళ్లపల్లి గ్రామంలోగల ఎంపి యుపిఎస్ పాఠశాలలో విద్యార్థులకు ఆ గ్రామ ఉపసర్పంచ్ మేతరి శోభారాణి ఏసు తన సొంత ఖర్చులతో స్వచ్ఛందంగా 40 మంది విద్యార్థులకు గురువారం షూ ంపిణీ చేశారు. ఈ సందర ్భంగా ఉపసర్పంచ్ మేతరి శోభ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించాలని, పాఠశాల స్థాయి నుండే క్రమశిక్షణ కలిగి మహోన్నతుల, నాయకులను ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరా లను అధిరోహించాలన్నారు. గ్రామీణ పాఠశాలలో విద్యను అభ్యసించిన విదా ్యర్థులే అన్ని రంగాలలో ముందుకు దూసుకు వెళుతున్నారని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతోపాటు ఆటపాటలు, సా ంస్కృతిక రంగాలలో ముందు కు వెళ్లి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. విద్యార్థులు క్రమ శిక్షణతో చదివి తల్లిదం డ్రులకు, గురువులకు పేరు తీసుకురావాలన్నారు. అదేవిధంగా పై చదువులకు పై స్థాయికి వెళ్లిన అనంతరం సమాజ సేవా కార్య క్రమాల లో పాలు



పంచుకోవాలన్నారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు వడ్డిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించా రు. ఈ సదర్భంగా పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది ఉప సర్పంచ్ మేతరి శోభారాణి ఏసులను శాలువాతో సన్మానించారు..ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సత్తెమ్మ, ఎంపిటిసి పొగాకు శ్రీశైలం, ఎస్ఎంసి చైర్మన్ శ్రీనివాస్,పా ఠశాల హెచ్ఎం వెంకటయ్య, మాజీ సర్పంచ్ గుండ్లపల్లి అనిత నర్సిరెడ్డి, అంజయ్య, దేవమ్మ, వెంకటరెడ్డి, జగన్, పరమేష్, వెంకటయ్య, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలకు ఆకర్షితులై టిఆర్ఎస్‌లో చేరిక

**నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 22 ప్రభాతవార్త**

రా ష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై అన్ని వర్గాలవారు బిఆర్ఎస్ పార్టీలో చేర డానికి ఉత్సా హం చూపిస్తున్నారని హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి అన్నారు. ఆయన గురువా రం పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ చల్లా శ్రీలతారెడ్డి ఆధ్వర ్యంలో జెపిఎస్ ఆ టో యూనియన్‌నుండి 10 కుటుంబాలు బిఆర్ఎస్‌పార్టీ లో చేరగా వారికి కండువాలు కప్పి పార్టీలోకిఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాతనే వివిధ యూనియన్ల సంఘాలు అభివృద్ధి చెందుతున్నాయని పేర్కొన్నారు. ఏ రాష్ట్రంలో అమలు చేయని సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్నాయని, పార్టీ అభివృద్ధి కోసం కొత్త పాత అనే తేడా లేకుండా అందరు కలిసి పార్టీని



గడప గడపకు తీసుకెళ్లాలని పిలుపునిచా ్చరు. పార్టీలో చేరిన ఆటో యూనియన్ సభ్యులు మహేష్, పవన్, శివకుమార్, మనోజ్, నాగార్జున, అంజి, బి.నాయుడు, శ్రీను, వి.కోటయ ్య, డి.నాగ తదితరులకు కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కా ర్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, ఎంపిపి లకుమళ్ల జ్యోతిభిక్షం, జడ్‌పిటిసి రాపోలు నర్సయ్య, డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు, గ్రంధాలయ అభివృద్ధి కమిటి చైర్మన్ గుర్రం మార్కండేయ, పార్టీ ప్రధాన కార ్యదర్శి చిత్తలూరి పెద సైదులు, కౌన్సిలర్లు తా ళ్లూరి సాయి, సయ్యద్ బాషా, అలక సరిత, కుంకు సులోచన, నాగవేణి, లలిత తదితరులు పాల్గొన్నారు.

## మాల్ మార్కెట్ యార్డులో ప్రైవేట్ ఆల్బమ్ షూటింగ్

**చింతపల్లి డిసెంబర్ 22 ప్రభాతవార్త**



చింతపల్లి మండలపరిధిలోని మాల్ వెంకటేశ్వరనగర్‌లోని మార్కెట్ యార్డులో గురువారం పల్లె వెలుగు ప్రైవేట్ ఆల్బమ్ కళాకారులతో గ్రూప్ సాంగ్‌పై చిత్రీకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల యు ట్యూబ్‌లో విశాఖపట్టణానికి చెందిన నేను అట్లాంటి ఇట్లాంటి ఆడదాన్ని కాదు బావా,.. నీ పల ్సర్ బైక్‌పై రాను బావో అనే ప్రైవేట్ సాంగ్‌తో గాజువాక ఝాన్సీ ఎంతో మంది అబిమానులను ఆ పాటతో ఆకట్టుకుంది. అదేవిధంగా మాల్ పరిసరప్రాంతాలలో, మార్కెట్ యార్డులో 3 గంటల సేపు పాటలపై చిత్రీకరణ చేపట్టారు. అదేవిధంగా మాల్ సమీపంలో గల వెంకటేశ్వరస్వామి గుట్టపై కొన్ని సన్నివేశాలు చిత్రీకరించారు. ఈ సందర్భంగా విశాఖకు చెందిన డ్యాన్ ్స మాస్టర్ కళాధర్ మాట్లాడుతూ నేను ఈ ప్రాంతంలో రెండు పాటలకు షూటింగ్ చేస్తునా ్నమన్నారు, ఈ సందర్భంగా జనం కిక్కిరిసి ఝాన్సీ చేస్తున్న పాటలు, సన్నివేశాలను గ్రామం నుండి జనం తిలకించారు.

## అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ల పట్టివేత

**డిండి, డిసెంబర్ 22 ప్రభాతవార్త**



అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు ట్రాక్టర్ పట్టుకున్నట్లు డిండి సబ్ ఇన్‌స్పెక్టర్ సురేష్ తెలిపారు. ఇందుకు సంబంధించి ఎస్ఐ సురేష్ అందించిన వివరాల ప్రకారం మండలంలో ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను గురువారం తెల్లవారు జామున పట్టుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా మూడు ట్రాక్టర్ల యజమానులపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎవరైనా ఇసుకను అక్రమంగా తరలిస్తే చర్యలు తప్పవన్నారు.

## సర్వమానవ సౌభ్రాతృత్వం నేర్పునది క్రైస్తవం

**నార్కట్‌పల్లి,డిసెంబర్ 22 ప్రభాతవార్త**



సర్వమానవ సౌభ్రాతృత్వాన్ని ప్రతి ఒక్కరూ నమ్మి పాటించాలని శత్రువులను కూడా ప్రేమతో చూడాలని క్రైస్తవం నేర్పుతుందని నార్కట్‌పల్లి సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకన్నలు అన్నారు.గురువారం నార్కట్‌పల్లి మండలంలోని అమ్మఒడి ప్లేస్కూల్లో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఆమె పాల్గొని పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.పిల్లలంతా సాంటా మరియు ఎంజిల్‌ల వేశధారణలో అలరించారు.కార్యక్రమంలో ప్లేస్కూల్ విద్యార్థినీ విద్యార్థులు, నిర్వాహకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పెండింగ్ స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలి

**దేవరకొండ, డిసెంబర్ 22 ప్రభాతవార్త**

రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న 2200 కోట్ల ఫీజు రీయింబర్స్ మెంట్ మరియు స్కాలర్ షిప్స్ ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ ఆధ్వర్యంలో గురువారం దేవరకొండ పట్టణంలోని కోదాడ జడ్చర్ల జాతీయ రహదారి బస్టాండ్ వద్ద ధర్నా నిర్వహించి, రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు, ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యలమల గోపీచంద్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నుండి కూడా విద్య రంగాన్ని పూర్తిగా విస్మరిస్తూ నిర్వీర్యం చేస్తున్న పరిస్థితి, కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్య అందిస్తామన్న ముఖ్యమంత్రి నేడు విద్యారంగానికి కనీసం నిధులు కేటాయించకుండా దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.పేద,మధ్యతరగతి విద్యార్థుల ఉన్నత విద్యకు ఆధారమైన ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయకుండా విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేసే కుట్ర ప్రభుత్వం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. సకాలంలో రీయింబర్స్ మెంట్ విడుదల కాకపోవడంతో కళాశాల యజమాన్యాలు విద్యార్థులకు ఫీజులు కట్టాలని లేకుంటే సర్టిఫికెట్లు సైతం ఇవ్వకుండా విద్యార్థులను మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్న పరిస్థితి నేడు రాష్ట్రంలో నెలకొందని తెలిపారు.కాబట్టి వెంటనే పెండింగ్ లో ఉన్న రీయింబర్స్ మెంట్ లను విడుదల చేయాలని డిమాండ్‌చేశారు. ఈకార్యక్రమంలో నగర జాయింట్ సెక్రెటరీ రాకేష్, నగర సోషల్ మీడియా ఇన్చార్జి శ్రీకాంత్, ఉపకార్యదర్శి మధు, మోతిలాల్, శివ, రామ్, గోపి, సాయి,లక్ష్మణ్,హరీష్,విద్యార్థులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేయాలి

**నూతన్‌కల్, డిసెంబర్ 22 ప్రభాతవార్త**

వ్యవసాయ రంగానికి నిరంతరాయంగా 16 గంటల విద్యుత్తును సరఫరా చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఇమ్మారెడ్డి రాజా బహుదూర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గురువారం మండల కేంద్రంలోని విద్యుత్ ఉపకేంద్రం వద్ద మాట్లాడుతూ ప్రభుత్వం 24 గంటలు వ్యవసాయ రంగానికి కరెంటు అందిస్తున్నామని గొప్పలు చెప్పుకోవడం తప్ప ఫలితం శూన్యమని విమర్శించారు కనీసం 16 గంటల విద్యుత్తును అందించి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో పసుల అశోక్‌కుమార్, కొరివి గంగయ్య, స్వామి రైతులు తదితరులు ఉన్నారు.


**PUBLIC NOTICE**

The General Public is hereby Informed that our client M/s. Shriram Finance Limited, Nagaram Branch, Medchal-Malkajgiri District Is dealing with financing business. In the course of business, **Smt. Goppa Kavitha, W/o. Bangaru Reddy,** aged about 32 years, Occupation: Housewife, R/o. H.No.3-344/F-203, Sai Sreeja Apartments, East Gandhi Nagar, Nagaram, Keesara Mandal, Medchal-Malkajgiri District, has approached our client for trade finance and accepted to deposit her title deeds in the respect of the property **SCHEDUE OF PROPERTY:-** All that the Open Plot bearing No.1206 (Residential Zone), in Survey Nos.869, 870, 873/E, 873/EE and 877, admeasuring an area of 227 square yards or Its equivalent to 189.772 square meters, Situated at "SRI LAKSHMI NARASIMHA ENCLAVE" (L.P. No. 71/96), Bhongir Town and Mandal, within limits of Bhongir Municipality Ward No.5 and Block No.5, SRO: Bhongir, Yadadri Bhongir District and Bounded by:- North: Plot No.1205, South: Plot No.1207, East: Plot No.1213, West: 33" Wide Road, as security for the loan availed by her. If any person or persons having any claim or interest in the above property may approach the undersigned within seven days from the date of this publication or else our client will proceed with the transaction.

**M. VANAMA RAJU**
**ADVOCATE, HYDERABAD**
**Mobile No.9963874156**


## రైతులకు ఉచితంగా డ్రమ్స్‌సీడర్ పంపిణీ

**మోతె, డిసెంబర్ 22 ప్రభాతవార్త**

మండల పరిధిలో ని నసీంపేట గ్రామ పంచాయతీ ఆవరణములో అఅచీ గ్రామీణ అభివృద్ధి సంస్థతో కలిసి మిథేన్ వాయువును అరికట్టడం కోసం ఊరిలో ఆరుతడి విధానం అవలంబిస్తున్న రైతుల కోసం స్వామి వివేకానంద రూరల్ డెవలప్మెంట్ సంస్థ వారి సహకారంతో గురువారం డైరెక్టర్ గౌస్ రైతులకు ఉచితంగా డ్రమ్స్ సీడర్ ను పంపిణి చేశారు ఈ సందర్భంగా మాట్లా డుతూ రైతులు డ్రమ్స్ సీడర్ విధానాన్ని అవలంబించి కూలీల ఖర్చులు తగ్గించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో మేనేజర్ జీవన్ అలీ, సూపర్వైజర్ యాకూబ్, మండల కోఆర్డినేటర్ మూల ఎల్లయ్య గ్రామ ఉప సర్పంచ్ గుండాల జ్యోతి నాగరాజు,రైతులు కాంపాటి సైదులు, అర్వపల్లి శ్రీను,రమేష్, నాగయ్య, ములకలపల్లి అమిన్ వెంకన్న పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**నార్కట్‌పల్లి,డిసెంబర్ 22 ప్రభాతవార్త**

కరోనా కొత్త వేరియంట్ ప్రబలుతున్న నేపథ్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సూచనలు ప్రజలు పాటించి అప్రమత్తంగా ఉండాలని,తమతో పాటు అందరి ఆరోగ్య రక్షను దృష్టిలో ఉంచుకుని తగు జాగ్రత్తలను పాటించాలని అక్కెనపల్లి ఎఫ్‌సిఎస్ డైరెక్టర్ మాజి ఎంపిటిసి కొమ్ము యాదయ్య ఒక ప్రకటనలో కోరారు.

## ఉపాధి హామీ వేతనాన్ని ఇప్పించాలని ఎంపిడివోకు వినతి

అనంతగిరి, డిసెంబర్ 22 ప్రభాతవార్త



ఉపాధి హామీ పథకంలో భాగంగా చేసిన పనికి వెంటనే వేతనాన్ని ఇప్పించాలని కోరుతూ మండల పరిధిలోని వాయిల సింగారం గ్రామా నికి చెందిన అమరబోయిన భాగ్యమ్మ గురువారం ఎంపిడివోకు వినతి పత్రాన్ని అందించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో భాగంగా 42 రోజులు పని చేశానని, తమ గ్రూప్‌లోని సభ్యులందరికీ కూలీ వేతనాలు బ్యాంకు ఖాతాలో జమ అయ్యాయని, తనకు మాత్రం ఒక్క రోజు కూలీ కూడా జమ కాలేదన్నారు. ఈ విషయంపై గ్రామపంచాయితీ కార్యదర్శిని అడగగా నీ డబ్బులు మిర్యాలగూడలోని ఒక వ్యక్తి బ్యాంకు అకౌంట్‌లో జమ అయ్యాయని సమాధానమిచ్చారన్నారు. ఇది ఎలా జరిగిందని ప్రశ్నించగా కార్యదర్శిగా కోపంతో, నిర్లక్ష్య వైఖరితో వ్యవహరిస్తున్నాడన్నారు. వెంటనే తన 42 రోజుల కూలీ వేతనాన్ని తనకు వెంటనే అందించేలా చర్యలు తీసుకోవాలని, తన డబ్బులు తనకు రాకుండా వేరే అకౌంట్‌లోకి వెళ్లే విధంగా చేసిన వారిపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలన్నారు.

## మెడికల్ షాపుల్లో డ్రగ్ ఇన్‌స్పెక్టర్ తనిఖీలు

కోదాడ టౌన్, డిసెంబర్ 22 ప్రభాతవార్త



జిల్లా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ సురేందర్ గురువారం పట్టణంలోని పలు మెడికల్ షాపులలో తనిఖీలు నిర్వహించారు. బిల్ బుక్స్ పరిశీలించారు. మెడికల్ షాపు యజమానులందరూ ఖచ్చితంగా బిల్‌బుక్స్ మెయింటెన్ చేయాలని, షాపులను శుభ్రంగా దుమ్ము లేకుండా ఉంచుకోవాలని, రిఫ్రిజిరేటర్లను ఎల్లప్పుడూ ఆన్‌లో ఉంచుకోవాలని, బిల్లులు లేకుండా మందులు కొనుగోలు చేయ రాదని, ఫార్మాసిస్టు ఖచ్చితంగా షాపులో ఉండాలని, షెడ్యూల్ రిజిస్టర్ నిర్వ హించాలన్నారు. కాల పరిమితి ముగిసిన మందులను ఉంచేందుకు ప్రత్యే కంగా డబ్బాను అందుబాటులో ఉంచాలని సూచించారు. నియమాలను పాటించకపోతే అవసరమైతే క్రిమనల్ కేసులను బుక్ చేస్తామని హెచ్చరించారు.

## ఓదార్చే మనస్సు కన్నా సాయం చేసే గుణమే మిన్న

మునగాల, డిసెంబర్ 22 ప్రభాతవార్త



మండల కేంద్రంలో 65వ నెంబర్ జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాద ఘటన భాదిత కుటుంబాలకు గురువారం మండల ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్ వారి ఆధ్వర్యంలో గురువారం రూ. 1,00,501లను అందజేశారు. ప్రమాద ఘటన జరగడం భాదాకరమన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పోతుగంటి శ్రీనివాసరావు, వాసవి క్లబ్ గవర్నర్ వంగవీటి వెంకటగురుమూర్తి, గ్రామ సర్పంచ్ చింతకాయల ఉపేందర్, వాసవి క్లబ్ అధ్యక్షుడు కాపర్తి మణికంఠకుమార్, ఆర్యవైశ్య పెద్దలు నల్లపాటి శ్రీనివాస్, కందిబండ సత్యనారాయణ, ఎల్‌వి ప్రసాద్, అర్వపల్లి శంకర్, చిల్లంచర్ల ప్రభాకర్, పోలిశెట్టి నవీన్‌కుమార్, పివిడి ప్రసాద్, వాసా శ్రీనివాసరావు, నల్లపాటి నాగేశ్వరరావు, చక్క కిషోర్, అర్వపల్లి రామారావు, అద్దంకి రామారావు, నరేష్, ఆర్యవైశ్య పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా బీసీ కుల జనగణన చేపట్టాలి

కోదాడ రూరల్, డిసెంబర్ 22 ప్రభాతవార్త



బీసీ కుల జనగణన చేపట్టాలని, బీసీల జనాభా దామాషా ప్రకారం 50 శాతం రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ఈసీ మెంబర్ పిల్లుట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం కందుకూరి ఉపేందర్ అధ్యక్షతన రంగా థియేటర్ చౌరస్తాలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి పలు రాజకీయ పార్టీల నాయకులు, కుల సంఘాల నాయకులు, మేధావులు, విద్యావంతులు పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ సర్పంచ్ పార సీతయ్య మాట్లాడుతూ జనాభా లెక్కల సేకరణలో వెనుకబడిన కులాల జనగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వెనుకబడిన కులాల సంక్షేమ కార్యక్రమాలను మరింత పకడ్బందీగా రూపకల్పన చేయడానికి బీసీ కులాల వివరాలు ప్రభుత్వానికి ఎంతగానో ఉపకరిస్తాయన్నారు. పిల్లుట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీ కుల జనగణనను వెంటనే చేపట్టాలని, చట్టసభల్లో విద్య, ఉద్యోగ రంగాలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కేటాయించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా బిఎస్పీ రాబోవు ఎన్నికల్లో బిసిలకు 60-70 సీట్లు కేటా యిస్తామన్నారు. ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్‌ను అన్ని పార్టీలు ఆదర్శంగా తీసుకుని టిక్కెట్లు కేటాయించే దమ్ము ఉందా అని ఆయన సవాలు విసిరారు. ఈ కార్యక్రమంలో ఉయ్యాల నర్స య్య, పాలూరి సత్య నారాయణ, ముత్యాలు, రాపోలు నవీన్, పిడమర్తి దశరథ, రామారావు, కాంపాటి శ్రావణ్‌కుమార్, యర్రమళ్ల నాగమణి, వెంపటి నాగమణి, నాగమల్ల జ్యోతి, ఆశాబేగం, సయ్యద్ రఫీ, నెమ్మాది సురేష్, సురేందర్, నాగయ్య తదితరులు పాల్గన్నారు.

## అధ్వాన్నంగా మారిన రోడ్లు

మునగాల, డిసెంబర్ 22 ప్రభాతవార్త



రెండు మండలాల మధ్య ఉన్న లింకు రోడ్లు అధ్వాన్నంగా మారిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. మండల పరిధిలోని గణపవరం - తంగెళ్లగూడెం రోడ్డు కిలోమీటర్ దూరం మేరకు అధ్వాన్నంగా మారి ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో పాటు తిమ్మారెడ్డిగూడెం నుండి చెట్లముకుందాపురం గ్రామానికి ఉన్నటువంటి బిటి రోడ్డు శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారిందని పలువురు ప్రయాణీకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక పక్క గుంతలు, గుంతల్లో నీరు నిలిచి ప్రవహిస్తుండడంతో రోడ్డు రోజు రోజుకు గుంతలమయంగా మారి పాదచారులు సైతం నడవలేని పరిస్థితి నెలకొంది. ఇదిలా ఉంటే నిత్యం ట్రాక్టర్లు, భారీ వాహనాలు ఈ రోడ్లపై ప్రయాణించడంతో గుంతలు మరింత పెద్దగా తయారై ద్విచక్రవాహనాలు వెళ్లాలంటే ఇబ్బందులు తప్పడం లేదని వాహన చోదకులు పేర్కొంటున్నారు. రెండు మండలాల మధ్య ఉన్న ఈ లింకు రోడ్లు మరమ్మత్తులకు గురైనప్పటికీ ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోకపోవడం పట్ల ప్రజలు అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రయాణీకులు, వాహనదారుల ఇబ్బందులు తొలగించేలా ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకుని రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## శ్రీ ఎలైట్ స్కూల్ విద్యార్థులకు రాష్ట్ర స్థాయి ర్యాంకులు

కోదాడ టౌన్, డిసెంబర్ 22 ప్రభాతవార్త



గణితశాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతిని పుర స్కరించుకుని ఎస్‌ఆర్‌ఎఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 11న నిర్వహించిన రాష్ట్ర స్థాయి మ్యాథ్స్, సైన్స్ ఒలంపియాడ్ పోటీ పరీక్షల్లో కోదాడకు చెందిన శ్రీ ఎలైట్ స్కూల్‌కు చెందిన ఆరుగురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించారు. నీలిమ, హిమతేజ్, అభినయరెడ్డి, ఉదయ్ కిరణ్, నిహాల్‌ఖాన్, శశిప్రీతమ్‌తో పాటు ఉమ్మడి జిల్లా స్థాయిలో 22 మంది విద్యార్థులు జిల్లా ప్రథమ, ద్వితీయ ర్యాంకులను సాధించారు. వీరికి హైద్రాబాద్ రవీంద్రభారతిలో జరిగిన అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు అవార్డులను అందజేశారు. అవార్డులు పొందిన విద్యార్థులను గురువారం పాఠశాల ఆవరణలో కరస్పాండెంట్ వేదాంతరావు, ప్రిన్సిపాల్ నరేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులను అభినందించారు.

## ఛలో సూర్యాపేటను విజయవంతం చేయాలి

కోదాడ రూరల్, డిసెంబర్ 22 ప్రభాతవార్త

రాష్ట్రంలో ఉపాధి హామీ పనులపై కేంద్ర ప్రభుత్వ దుష్ప్రచారానికి వ్యతిరేకంగా నేడు అన్ని జిల్లాల కేంద్రాల్లో బిఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాలు నిర్వహించాలని బిఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపులో భాగంగా ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ఆదేశాల మేరకు నిర్వహించే రైతు సోదరుల ఛలో సూర్యాపేట కార్యక్రమంలో నియోజక వర్గంలోని రైతులు, పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని మండల పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కాసాని శ్రీనివాసరావు, శెట్టి సురేష్‌నాయుడులు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయాలని, బోర్లు, బావులకు మీటర్లు బిగించాలని కుట్ర పన్నుతున్న కేంద్ర ప్రభుత్వ ఒత్తిడికి వ్యతిరేకంగా చేపట్టిన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

## కిట్స్‌లో ఘనంగా శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు

కోదాడ రూరల్, డిసెంబర్ 22 ప్రభాతవార్త



స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం గణితశాస్త్ర నిపుణులు శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు కళాశాల చైర్మన్ డాక్టర్ నీలా సత్యనారాయణ తెలిపారు. రామానుజన్ జయంతి వేడుకల సందర్భంగా కళాశాలలోని బిటెక్ ప్రథమ సంవత్సరం విద్యార్థినిలు స్వయంగా వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా గణిత క్విజ్‌ను నిర్వహించారు. విద్యార్థినిలు రామానుజన్ జీవిత చరిత్రను మననం చేసుకున్నారు. కళాశాల అకడమిక్ అడ్వయిజర్ పోతుగంటి నాగేశ్వరరావు మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ దేశం గర్వించదగ్గ గణితశాస్త్రవేత్త అని, 20వ శతాబ్దంలో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన గొప్ప మేధావి అని పేర్కొన్నారు. శుద్ధ గణితం, గణిత విశ్లేషణ, సంఖ్యాశాస్త్రం మొదలైన ఎన్నో గణిత సూత్రాలను ప్రపంచానికి పరిచయం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్ సిహెచ్. నాగార్జునరావు, గణిత అధ్యాపకులు చైతన్య, నరహరి, భువనేశ్వరి, మున్నీన్, వివిధ విభాగాధిపతులు రమేష్, స్రవంతి, ఎజాజ్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## అనంతగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిగా రంజిత్‌కుమార్‌రెడ్డి

అనంతగిరి, డిసెంబర్ 22 ప్రభాతవార్త

అనంతగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిగా రంజిత్‌కుమార్‌రెడ్డి గురువారం భాద్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన శ్రీనివాస్‌నాయక్ బదిలీపై వెళ్లడంతో ఆయన స్థానంలో రంజిత్‌కుమార్‌రెడ్డి వైద్యాధికారిగా బాద్యతలు చేపట్టారు.

# ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

హాలియా, (ప్రభాతవార్త).

జాతీయ గణిత దినోత్సవాన్ని హాలియా మున్సిపాలిటీలోని హాలియా పబ్లిక్ స్కూల్లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సిద్ధాంతాలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మేడేపల్లి మోహన్‌రావు, డైరెక్టర్లు తడకమళ్ల శ్రీనివాస్‌లు, ప్రిన్సిపాల్ గోపినాయర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్య పాఠశాలలో: హాలియా మున్సిపాలిటీలోని లక్ష్య ఉన్నత పాఠశాలలో గణిత శాస్త్రవేత్త శ్రీనివాసరామానుజన్ అయ్యంగార్ జన్మదిన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం గణిత ఉపాధ్యాయులను అభినందించారు. కార్యక్రమంలో తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, సర్వనేని సతీష్, నాగెండ్ల విజయభాస్కర్‌రెడ్డి,



ప్రిన్సిపాల్ అనుముల శ్రీనివాస్, సతీష్, నాంపల్లి ఎల్లయ్య, చుక్క మాధవి, సునీత తదితరులు పాల్గొన్నారు.

చల్మారెడ్డిగూడెంలో: అనుముల మండలంలోని చల్మారెడ్డిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రామానుజన్ జయంతి సందర్భంగా గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దాసా వెంకన్న, ఉపాధ్యాయులు అకురాతి అమృతయ్య, పల్‌రెడ్డి నిర్మల, మందా సైదులురావుగౌతమ్, తుమ్మకొమ్మ రామకృష్ణ, వడ్యా సునీత, గార్లపాటి



శ్యామలాదేవి, తీగల మల్లికార్జున్, కొరేపాక చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

న్యూకిడ్స్ పాఠశాలలో: హాలియాలోని న్యూకిడ్స్ పాఠశాలలో గణిత దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన గణిత ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగార్జున, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌బిఆర్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం



వేములపల్లి, డిసెంబర్ 22 (ప్రభాతవార్త):

మిర్యాలగూడ నియోజకవర్గంలోని పేద ప్రజలకు శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్‌రావు తనయుడు యువనేత నల్లమోతు భాస్కర్‌రావు తనయుడు యువనేత నల్లమోతు సిద్ధార్థ నేతృత్వంలో ఎన్‌బిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందిస్తున్న సేవలు అభినందనీయమని లక్ష్మీదేవిగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ చెర్కుపల్లి కృష్ణవేణిసుమన్ అన్నారు. గురువారం వేములపల్లి మండలం లక్ష్మీదేవిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని తాళ్లగడ్డ గ్రామానికి చెందిన వలంపట్ల వెంకటమ్మ మృతి చెందడం జరిగింది. గ్రామసర్పంచ్ చెరుకుపల్లి కృష్ణవేణిసుమన్ ద్వారా విషయం తెలుసుకున్న ఎన్‌బిఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ మృతురాలి అంత్యక్రియలకు హాజరైన బంధు మిత్రులు, స్థానికులు 200మందికి సరిపడ భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక భారతీయ రాష్ట్ర సమితి నాయకులు, ఎన్‌బిఆర్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుబంధు సమితి మండల అధ్యక్షునిగా మాధవరెడ్డి

రామన్నపేట, డిసెంబరు22 (ప్రభాతవార్త)

రైతుబంధు సమితి మండల అధ్యక్షునిగా బొక్కా మాధవరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాధవరెడ్డికి ఉత్తర్వులను అందించారు. ఈ సందర్భంగా గురువారం మాధవరెడ్డి మాట్లాడుతూ కష్టపడి పనిచేసే కార్యకర్తలకు బి.ఆర్.ఎస్ పార్టీలో సముచిత స్థానం ఖచ్చితంగా లభిస్తుందని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టిందని, రైతు బీమా, రైతులకు పెట్టుబడి కోసం రైతుబంధు పథకాన్ని అమలు చేయడమే కాకుండా ఇంకా వారి అభివృద్ధికి సి.యం కే.సీ.ఆర్ కృషి చేస్తున్నారని తెలిపారు. తనపై నమ్మకంతో ఈ పదవిలో నియమించినందుకు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు, సహకరించిన మండల బి.ఆర్.ఎస్ నాయకులకు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

## గుడిపల్లి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డిఎస్పీ




పెద్దఅడిశర్లపల్లి,డిసెంబర్22 (ప్రభాతవార్త):

మండలంలోని గుడిపల్లి పోలీస్ స్టేషన్‌ను గురువారం నాడు దేవరకొండ డిఎస్పీ ఎం.నాగేశ్వర్‌రావు ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. పోలీస్ సిబ్బందితో కలిసి పోలీస్ స్టేషన్ చుట్టు ఉన్న పరిసరాలను సందర్శించి పోలీసు సిబ్బంది యొక్క పరేడ్‌ను పరిశీలించారు,అనంతరం పోలీస్ స్టేషన్‌లో ఉన్న రికార్డులను పరిశీలించడంతో పాటు స్టేషన్‌లో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలతో మమేకం అయి వారితో స్నేహ భావంగా మెలగాలని సూచించారు.ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకొని విచారణ చేసి చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచనలు చేశారు.స్టేషన్ పరిసరాలను రికార్డులను పరిశీలించిన అనంతరం ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి సీఐ రవిందర్,ఎస్ఐ వీరబాబు.పోలీస్ సిబ్బంది సక్రునాయక్,రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్టియన్లకు దుస్తుల పంపిణీ



పెద్దఅడిశర్లపల్లి,డిసెంబర్22 (ప్రభాతవార్త):

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పేద క్రైస్తవులకు గురువారం నాడు తహశీల్దార్ కార్యలయంలో తహశీల్దార్ ఆంజనేయులు చేతుల మీదగా క్రైస్తవ సోదరులకు దుస్తుల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రతి ఒక్కరు పండగను ప్రశాంతంగా జరుపుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ ధృవకుమార్, ఆర్ఐ క్రాంతి,రమేష్,సత్యరాజ్.జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## బీసీ గురుకుల పాఠశాలలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

నాగార్జునసాగర్, డిసెంబర్ 22 (ప్రభాతవార్త):



నాగార్జునసాగర్ హిల్‌కాలనీలోని బీసీ గురుకుల పాఠశాల నందు గురువారం జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణితశాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి ప్రిన్సిపాల్ రజనీకాంత్ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రిన్సిపాల్ గణిత ఉపాధ్యాయులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నిజ జీవితంలో గణితం యొక్క ప్రాముఖ్యత రామానుజన్ కృషి ఎంతో గొప్పదని కొనియాడారు. అనంతరం విద్యార్థులు తయారు చేసిన వివిధ గణిత నమూనాలను ఏర్పాటు చేసిన ప్రదర్శనను ప్రిన్సిపాల్ ప్రారంభించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు వాటిని తిలకించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎస్‌ఆర్‌ఎమ్‌వో, సీవీఆర్‌ఎమ్‌వో పరీక్షల్లో టైం స్కూల్ విద్యార్థుల ప్రతిభ



హాలియా, (ప్రభాతవార్త). డిసెంబర్ 22:

శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణిత ఎస్‌ఆర్‌ఎమ్‌వో, సీవీఆర్‌ఎమ్‌వో ఒలంపియాడ్ పరీక్షల్లో హాలియా మున్సిపాలిటీలోని టైం పాఠశాలకు చెందిన ఎమ్.హన్సిత రాష్ట్ర స్థాయిలో 4వ ర్యాంకు, ఎమ్.మల్లికార్జున్ జిల్లా స్థాయిలో 3వ ర్యాంకులను సాధించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో బహుమతులను అందజేశారు. ఈసందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ రాధిక, డైరెక్టర్లు ఎమ్.నరేందర్‌రెడ్డి, కోటిరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ శ్రీధర్‌రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

## బాలల పరిరక్షణ కమిటీ కరదీపిక పోస్టర్స్ ఆవిష్కరణ



హాలియా, (ప్రభాతవార్త). డిసెంబర్ 22:

ఐసీడీఎస్ ప్రాజెక్టు అనుముల పరిధిలో హాలియా మండల ప్రజాపరిషత్, మున్సిపాలిటీ కార్యాలయం నందు బాలల పరిరక్షణ కరదీపిక, పోస్టర్స్‌ను ఎంపీపీ సుమతిపురుషోత్తం, మున్సిపాలిటీ చైర్మన్ వెంపటి పార్వతమ్మశంకరయ్యలు గురువారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు బాలలు, బాల కార్మిక, బాల్య వివాహాలు, అక్రమ రవాణా హత్యాచారాలకు గురి కాకుండా ఉండడానికి గ్రామ, పట్టణ ప్రాంతాల్లో బాలల కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం బాలల పరిరక్షణ కోసం ఎంతో కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మి, మున్సిపాల్ కమిషనర్ వీరారెడ్డి, సీడీపీవో గంధం పద్మావతి, ఐసీడీఎస్ సిబ్బంది , ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## శివ పార్వతుల కల్యాణం

మెళ్లచెరువు డిసెంబర్ 22 (ప్రభాతవార్త)

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో గురువారం మాస శివరాత్రి సందర్భంగా శివపార్వతుల కళ్యాణ ఉత్సవములు, పల్లకీసేవలు, గుడిసేవలు, అన్నప్రసాద వితరణ, విశేష అర్చనలు అత్యంత వైభవంగా జరిగినాయి. ఈ కార్యక్రమాలలో కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక వెంకటేశ్వరశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, కున్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల



నర్సింహారెడ్డి, పెద్ద సంఖ్య లో భక్తులు పాల్గొన్నా రు.

# ప్రభుత్వాల వైఫల్యం ప్రజల్లోకి తీసుకుపోవాలి

**-మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి**

*నాగార్జునసాగర్, ప్రభాతవార్త:*



నాగార్జునసాగర్ కాలనీలోని రెడ్డి మండపంలో తిరుమలగిరిసాగర్ మండల విస్తృత సమావేశం ముఖ్యఅతిథిగా మాజీ మంత్రివర్యులు, మాజీ సీఎల్పీనేత కుందూరు జానారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసి 8ఏండ్లు అవుతున్న ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చి పూర్తిగా విస్మరించారు. పేద ప్రజలకు డబుల్‌బెడ్‌రూం, రైతులకు రుణమాఫీ, డ్వాక్రా మహిళలకు రుణాలు, దళితులకు మూడెకరాల భూమి ఇచ్చి వ్యవసాయానికి ఉచిత ఎరువులు, బోర్లు మోటారు వేస్తానని, ఉచిత కరెంట్ అని చెప్పి ప్రజల్ని పట్టి పీడిస్తున్నారు. విద్యుత్ అధికారులు, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి రూ.3016 ఇస్తానని, ఎన్నో హామీలు ఇచ్చి ప్రజల్ని మభ్యపెట్టి ఎన్నికలలో విజయం సాధించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజలు తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా ఈ నియోజకవర్గంలో ఉన్న కార్యకర్తలు కంకణం బద్దులై సైనికుల్లా పనిచేసి కాంగ్రెస్ పార్టీని అధికారం తేవడంలో ముందుండాలని సూచించారు. ఈ సమావేశంలో కర్నాటి లింగారెడ్డి, కొండేటి మల్లయ్య, రాష్ట్ర యువ నాయకులు కుందూరు జయవీర్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతావత్ శంకర్‌నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ధనవాత్ భాస్కర్‌నాయక్, తుమ్మలపల్లి శేఖర్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ శంకర్‌నాయక్, జిల్లా ఆర్గనైజింగ్ సభ్యులు గడ్డం సాగర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమావత్ కృష్ణనాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అధ్యక్షులు కలసాని చంద్రశేఖర్, గౌరవాధ్యక్షులు శాగం పెద్దిరెడ్డి, యువజన నియోజకవర్గ అధ్యక్షులు పగడాల నాగరాజు, ఉపాధ్యాక్షులు మేరావత్ మునినాయక్, లాలునాయక్, బద్రినాయక్, అంజి, హచ్చు, పాపిరెడ్డి, నాగేందర్, బిచ్యాలు, శౌరి, బాలు, చిట్టి తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలగిరిలో అండర్‌పాస్ బ్రిడ్జి ఆపే బాధ్యత టిఆర్ఎస్ నాయకులదే

*తిరుమలగిరి డిసెంబర్ 22 ప్రభాతవార్త*



తిరుమలగిరి మండలకేంద్రంలో వలిగొండ టు తొర్రూర్ రోడ్డు వైపు హైవే నిర్మాణంలో భాగంగా తెలంగాణ చౌరస్తాలో బ్రిడ్జి నిర్మాణం జరిగితే పట్టణంలో వ్యాపార వర్గాలు పూర్తిగా దెబ్బతినే అవకాశం ఉందని బ్రిడ్జి నిర్మాణం ని లిపివేసి అర్వపల్లి మాదిరిగా చేయవలసిన బాధ్యత బిఆర్ఎస్ పార్టీ నాయకులదేనని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు వై.నరేష్ అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజల ఓట్లతో అనేక పదవులు అనుభవించిన నాయకులందరు ప్రస్తుతం బిఆర్ఎస్ పార్టీలో ఉన్నారని, బ్రిడ్జి నిర్మాణం అమలును ఆపే బాధ్యత ముమ్మాటి కీ బిఆర్ఎస్ పార్టీ నాయకులదే అన్నారు. త్వరలో బ్రిడ్జి నిర్మాణ వ్యతిరేక కమిటీని ఏర్పాటు చేస్తామని, ఈ ఉద్యమంలో అన్ని వర్గాల వ్యాపారాలు, అన్ని పార్టీల యువజన సంఘాలు, నాయకులు తిరుమలగిరి పట్టణ అభివృద్ధి కొరకు భాగస్వాములై నిలవాలన్నారు. పార్టీలకతీతంగా బ్రిడ్జి నిర్మాణాన్ని ఆపి తిరుమలగిరి పట్టణ అభివృద్ధి కోసం పని చేయడానికి ప్రతి ఒక్కరు నడుం బిగించి ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.

## శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు




*నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 22 ప్రభాతవార్త*

గణిత మేధావి శ్రీనివాస రామాజన్ జయంతి సందర్భంగా జాతీయ గణిత దినోత్సవాన్ని శ్రీవాణి ఇంగ్లీష్ మీడియం, కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ఘనంగా నిర్వహించారు. శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికిపూలమాలలు వేసి నివాళులర్పించారు. క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులందజేశారు. సాంస్కృతిక పోటీలు పలువురిని అలరించాయి. ఈ కార్యక్రమం లో శ్రీవాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాడెంట్ కొణతం సీతారాంరెడ్డి, కృష్ణవేణి పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివా సరెడ్డి, డైరెక్టర్లు గడ్డం జగన్‌మోహన్‌రెడ్డి, కట్ట నళిని, మురారిశెట్టి రమేష్, ఉపాధ్యాయులు నాగయ్య, వీరాంజనేయులు, రవీందర్‌రెడ్డి, లత, నాగలక్ష్మి, స్రవంతి, పద్మ, లూకాస్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు టై, బెల్ట్‌లు పంపిణీ



*తిరుమలగిరి డిసెంబర్ 22 ప్రభాతవార్త*

గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ హోల్డర్, రచయిత, సమాజ సేవకులు, ప్రముఖ కళాకారుడు డాక్టర్ పెండెం కృష్ణకుమార్ ప్రాథమిక పాఠశాలలో చదువులతల్లి సరస్వతి, మన దేశానికి ఎనలేని సేవలు చేసిన స్వాతంత్ర్య సమరయోధులు, చరిత్రకారులు, మేధావులు, సంఘ సంస్కర్తల చిత్రపటాలు, కాళోజీ, సావిత్రిభాయిపూలే, సర్వేపల్లి రాధాకృష్ణన్, మదర్ థెరీసా , అబ్దుల్ కలాం లాంటి ఎందరో మహనీయుల చిత్ర పటాలు, టై, బెల్ట్‌లను ఉచితంగా అందించారు. రామచంద్రంగౌడ్ మాట్లాడుతూ దాత పెండెం కృష్ణకుమార్ చేస్తున్న విద్యా,వైద్య బ్యాగులు వాడకం, నీటి పొదుపు పరికరాలు, పరిశుభ్రత, మొక్కలు నాటే కార్యక్రమాలు గత 30 సంవత్సరాలుగా అనేక సేవలందిస్తూ సొంత నిధులను ఎంతో మందిని ఆదుకున్నారని తెలిపారు. అలాంటి వారికి ఆదర్శంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం అంజయ్య, ఉపాధ్యాయుడు సత్తయ్య, వెంకటయ్య,వెంకట రామనర్సయ్య, శైలజ, అయిత శ్రీను, సురేష్, ఇమ్మడి వెంకటేశ్వర్లు, పద్మారెడ్డి, కృష్ణమాచారి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## డా.ప్రశాంత్‌బాబుకు వీడ్కోలు



*తిరుమలగిరి డిసెంబర్ 22 ప్రభాతవార్త*

తిరుమలగిరి ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో డాక్టర్‌గా పని చేసి సేవలందించి ఉన్నత చదువులకు వెళుతున్న డా.ప్రశాంత్‌బాబును ప్రాథమిక ఆరోగ్యకేంద్రం సిబ్బంది గురువారం ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.కోటాచలం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రిలో సేవలు చేసినట్లయితే వారికి ప్రభుత్వ గుర్తింపు ఉంటుందని తెలిపారు. డా.ప్రశాంత్‌బాబు కోవిడ్ సమయంలో చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నెమరుగొమలు స్నేహలత, మార్కెట్ కమిటి చైర్మన్ కొమ్మినేని స్రవంతి సతీష్‌కుమార్, జడ్‌పిటిసి ధూపటి అంజలి, మున్సిపాల్టీ వైస్ చైర్మన్ రఘునందన్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర మెడికల్ హెల్త్ ఉద్యోగుల ప్రధాన కార్యదర్శి సుదర్శన్, బూత రాజు,సైదులు, డా.పద్మావతి, సిహెచ్‌వోబిచ్చునాయక్, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్ విద్యార్థికి సన్మానం

*మేళ్లచెరువు డిసెంబర్ 22 ప్రభాతవార్త*



స్థానిక మండల విశ్రాంత ఉపాధ్యాయుల సంఘ భవనంలో గురువారం స్థానిక ఉల్లి నేహ మెరిట్‌పై ఎంబిబిఎస్ సీటు సాధించిన సందర్భంగా పుస్తకమునకు రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేసి వైద్య రంగంలో రాణించాలని ఆశీర్వదించి సత్కరించారు. ఈ కార్యక్రమాలలో కర్నాటి లక్ష్మినర్సింహారెడ్డి, భద్రునాయక్, కాచిరాజు లక్ష్మినర్సింహారావు, వారం పిచ్చయ్య, పుల్లయ్య, మస్తాన్ సాహెబ్, రాజ్యం, నేహ తల్లిదండ్రులు, ఉల్లి ప్రియాంక కోటేశ్వరరావుతోపాటు అనేక మంది విశ్రాంత ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల అమలులో మతాలకు చోటు లేదు



*నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 22 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలలో మతాలకు చోటు లేకుండా సర్వమతాలకు ప్రాధాన్యత కల్పిస్తుందని శాసనసభ్యుడు శానంపూడి సైదిరెడ్డి పేర్కొన్నారు. గురువారం నియోజకవర్గ స్థాయి ప్రేమ విందు, క్రిస్మస్ దుస్తుల పంపిణీలో మాట్లాడుతూ కుల, మతాలకతీతంగా, రాజకీయాలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత కెసిఆర్‌కే దక్కిందన్నారు. క్రిస్టియన్లందుకు ఐకమత్యంతో క్రిస్మస్ పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. నియోజకవర్గ అభివృద్ధి నిధుల్లో అత్యధిక నిధులు మైనార్టీల అభివృద్ధికి, సంక్షేమానికి కేటాయించామని పేర్కొన్నారు. అన్ని మండలాల్లో క్రిస్టియన్ కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వ స్థలాలను ఎంపిక చేయాలని తహసిల్దార్‌లకు సూచించారు. . పాస్టర్లను ఆర్థికంగా బలోపేతం చేసేందుకై దళితబంధులో, డబల్ బెడ్ రూం ఇండ్లలో ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. దొండపాడు గ్రామంలో వాగుపై రూ.35 లక్షలతో వంతెన నిర్మాణం చేపట్టామని, త్వరలో ప్రారంభిస్తామన్నారు. క్రిస్మస్ కేక్ కట్ చేసి దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, వైస్ చైర్మన్ చల్లా శ్రీలతారెడ్డి, లకుమళ్ల జ్యోతిభిక్షం, పెండెం సుజాత శ్రీనివాస్, రాపోలు నర్సయ్య, సైదిరెడ్డి, తాళ్లూరి లక్ష్మినారాయణ, గుర్రం మార్కండేయ, వాసికర్ల సరిత, శ్రీదేవి, అరిబండి సురేష్‌బాబు, పాస్టర్లు మతానియేల్, ఆంద్రయ్య, ఫిలిప్,

## రాష్ట్ర స్థాయిలో విజయం సాధించాలి



*మేళ్లచెరువు డిసెంబర్ 22 ప్రభాతవార్త*

రామాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు ఎంపికైన విద్యార్థులు విజయ, నాగరత్నం, వెన్నెలను ఉపాధ్యాయులంతా ఆశీర్వదించి సత్కరించారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో ఈనెల 24 నుండి 26 వరకు జరుగు రాష్ట్ర స్థాయి హాకీ పోటీలలో గొప్ప విజయం సాధించాలని ఆశీర్వదించారు. ఈ సన్మాన సభలో ఉస్మాన్, మధు, హనుమంతరావు, రహనాబేగం, రవి, జగ్గునాయక్, రమేష్, సత్యనారాయణ, బాలాజీ పాల్గొన్నారు.

## కుక్కల బెడదను నివారించండి

*తిరుమలగిరి డిసెంబర్ 22 ప్రభాతవార్త*



తిరుమలగిరి మున్సిపాల్టీకేంద్రంలో కుక్కలు, పందులు, కోతుల బెడదను నివారించాలని గొర్రెల, మేకల పెంపకంసంఘం దారుల జిల్లా అధ్యక్షుడు కడెం లింగయ్య కోరారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తిరుమలగిరి మున్సిపాల్టీకేంద్రంలో బజార్ల వెంట ఒంటరిగా ఒక మనిషి నడవలేని స్థితిలో మున్సిపల్ కేంద్రం ఉందని, మునిసిపాల్టీ వారు వెంటనే కుక్కల, పందుల, కోతుల బెడదను నివారించాలని కోరారు. స్కూల్ విద్యార్థులు రోడ్లవెంట వెళ్లాలంటే భయంతో వెళ్లాల్సి వస్తుందని, ఎపుడు కుక్కల, కోతుల, పందుల దాడికి గురవుతామని భయాందోళనలు చెందుతున్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి కుక్కల, కోతుల, పందుల నివారణ కొరకు స్పందించాలని కోరారు.

## ఘనంగా మేథమేటిక్స్ డే

*తిరుమలగిరి డిసెంబర్ 22 ప్రభాతవార్త*

రామానుజన్ జయంతిని పురస్కరించుకొని గురువారం మేథమేటిక్స్‌డే సందర్భంగా కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో మేదమేటిక్స్‌డేను ఘనంగా నిర్వహించారు. మాస్కి ఎక్స్‌పో పేరుతో నిర్వహించిన విద్యార్థులు రకరకాల మేథ్స్ ప్రాజెక్ట్ వర్క్, వర్కింగ్ మోడల్ ఛార్ట్స్ తయారు చేసి విద్యార్థుల సృజనాత్మక శక్తిని ప్రదర్శించారు. పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ రవీందర్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండి ఇలాంటి ఎగ్జిబిషన్‌లో పాల్గొనడం వలన విద్యార్థుల సృజనాత్మక శక్తి పెరుగుతుందన్నారు. వ్యక్తిగత జీవితంలో గణితం ప్రాధాన్యత ఎంతోఉంటుందని, ఈ కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ లెక్చరర్ రవీందర్, పాఠశాల ప్రిన్సిపాల్ బత్తిని నాగేష్, గణిత ఉపాధ్యాయుడు బి.యాదగిరి, నరేష్, పాషా, కలీం, సతీష్, ఉష, ఉపేంద్ర, అరుణ, పర్వినా పాల్గొన్నారు.

## కస్తూరిభా బాలికల విద్యాలయాలకు చేయూతనిస్తున్న కస్తూరి ఫౌండేషన్

మునుగోడు, డిసెంబర్ 22 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయంలో కనీస వసతులు లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని పాఠశాల సిబ్బంది ద్వారా తెలుసుకుని రూ. 4.50 లక్షల వ్యయంతో మరమ్మత్తులు చేపట్టిన సందర్భంగా గురువారం పాఠశాలలో స్పెషల్ ఆఫీసర్ సంధ్యారాణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి శ్రీ చరణ్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కస్తూరి శ్రీచరణ్ మాట్లాడుతూ 2017లో కస్తూరి ఫౌండేషన్ ప్రారంభించినప్పుడు విద్యారంగాన్ని సేవా రంగంగా ఎంచుకుని ఆరు సంవత్సరాల నుండి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. పేదరికంతో ఏ విద్యార్థి కూడా చదువుకు దూరం కావద్దనే ఉద్దేశ్యంతోనే ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. మన ఊరి బడులను మనమే బాగుపర్చుకోవాలని, తరగతి గదిలోనే దేశ భవిష్యత్ నిర్మాణం ఉంటుందన్నారు. ఈ విద్యా సంవత్సరంలో మా ఫౌండేషన్ బాలికల విద్యపై, అంగన్‌వాడీ పాఠశాలలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కస్తూరిభా విద్యాలయాలను పట్టించుకుని మౌళిక సదుపాయాలు కల్పించాలని కోరారు. సమాజంలో అన్ని రంగాల్లో మహిళలు ముందున్నారని గుర్తు చేస్తూ విద్యార్థినిలు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదిగి సమాజ సేవ చేయాలని కోరారు. మనలో బలమైన సంకల్పం ఉంటే ఏదైనా సాధించగలమని అదే సంకల్పంతో విద్యార్థులు కష్టపడి చదివితే మంచి మార్కులు సాధిస్తారన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థినిలకు నోట్‌బుక్స్, స్టేషనరీ సామాగ్రి, జ్యూట్ బ్యాగులు, గ్రామర్ బుక్స్, డిక్షనరీలు, స్పోర్ట్స్ మెటీరియల్స్, మైక్ సెట్, ఇంటర్ విద్యార్థినిలకు ఆల్ ఇన్ వన్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు భిక్షపతి, ఎస్ఎంసి చైర్మన్ సైదమ్మ, ఫౌండేషన్ సభ్యులు సాగర్ల లింగయ్య, రామకృష్ణ, మహేష్, రామకృష్ణ, పిన్నింటి నరేందర్‌రెడ్డి, జహంగీర్, దర్శనం వేణుకుమార్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## సివిల్ సప్లయ్ హమాలీ కార్మికుల పట్ల ప్రభుత్వం చిన్నచూపు

నల్లగొండ టౌన్, డిసెంబర్ 22 ప్రభాతవార్త

పెంచిన సివిల్ సప్లయ్ హమాలీ రేట్లను వెంటనే జీవో విడుదల చేసి అమలు చేయాలని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. సమ్మెలో భాగంగా 9వ రోజు గురువారం గోదాం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొమ్మిది రోజులుగా సమ్మె చేస్తున్నా అధికారులు, ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరమన్నారు. జనవరి 2022 నుండి కొత్త రేట్లు అమలు కావాల్సి ఉన్నప్పటికీ నేటికీ జీవో విడుదల చేయకుండా సివిల్ సప్లయ్ అధికారులు నిర్లక్ష్య వైఖరి అవలంభిస్తూ దాటవేస్తున్నారని ఆరోపించారు. గతంలో అధికారులు చర్చలు జరిపి రేట్లు పెంచినప్పటికీ పెంచిన రేట్లు ఇవ్వకుండా జీవో విడుదల చేయకుండా కాలయాపన చేయడం విచారకరమన్నారు. చర్చల పేరుతో అధికారులను ఎన్నిమార్లు కలిసినా ఇస్తామని చెబుతూ నేటికి కూడా కొత్త రేట్లు ఇవ్వకపోవడం ఎంత వరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. 2022 జనవరి నుండి పెంచిన హమాలీ రేట్లు పాత బకాయిలతో సహా వెంటనే విడుదల చేయాలన్నారు. తక్షణమే పెంచిన రేట్లు అమలు చేసి కార్మికులకు న్యాయం చేయాలన్నారు. సివిల్ సప్లయ్ అధికారులు హమాలీలను బెదిరింపులకు గురి చేయడం విచారకరమన్నారు. బెదిరింపులు మానుకోకపోతే పోరాటాలను తీవ్రతరం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దొనకొండ వెంకటేశ్వర్లు, లెనిన్, సల్వాది జానయ్య, రాములు, బుచ్చయ్య, గిరి, నగేష్, సైదులు, యాదయ్య, కృష్ణ, లింగస్వామి, జానీ, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.



## కడుపు నొప్పి భరించలేక ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య

నల్లగొండ టౌన్, డిసెంబర్ 22 ప్రభాతవార్త

కడుపు నొప్పి భరించలేక ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న సంఘటన టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని గొల్లగూడ ప్రాంతానికి చెందిన నిర్సనమెట్ల పెద్ద వెంకన్న కుమార్తె కావ్య(17) కొండమల్లేపల్లి గురుకుల పాఠశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతుంది. గత ఆరు నెలలుగా కడుపు నొప్పితో కావ్య భాదపడుతుండగా పలుమార్లు ఆసుపత్రిలో చూపించి చికిత్స కూడా చేయించారు. గత నెల రోజుల క్రితం కూడా విపరీతంగా కడుపు నొప్పి రావడంతో కావ్యను హాస్టల్ నుండి ఇంటికి తీసుకువచ్చారు. గురువారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో చున్నీతో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి తండ్రి వెంకన్న ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఏమిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి తెలిపారు.



## వజ్రోత్సవ వేడుకల పోస్టర్లు విడుదల

నడిగూడెం, డిసెంబర్ 22 ప్రభాతవార్త




ఎస్టీయు ఆవిర్భవించి 75 వస ంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నెల 24, 25 తేదీలలో హైద్రాబాద్‌లో జరగనున్న వజ్రోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని కోరుతూ ఎస్టీయు నాయకులు గురువారం మండల కేంద్రమైన నడిగూడెంలో పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు బంధం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రమోషన్లు, బదిలీలు వెంటనే చేపట్టాలన్నారు. పెండింగ్‌లో ఉన్న మూడు డిఎలను విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు టి. భద్రారెడ్డి, మద్దూరు వెంకటరెడ్డి, జిల్లా నాయకులు భూక్యా చందూలాల్, శోభన్‌బాబు, నాగార్జున, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మహాసభల విజయవంతానికై ప్రచారం

నడిగూడెం, డిసెంబర్ 22 ప్రభాతవార్త

వ్యవసాయ కార్మిక సంఘ రాష్ట్ర మూడవ మహాసభలు ఈ నెల 29 నుండి 31 వరకు ఖమ్మంలో జరగనున్న నేపథ్యంలో విజయవంతం చేయాలని కోరుతూ మండలంలోని వల్లాపురం గ్రామంలో గురువారం నాయకులు ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. కేరళ ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ ముందుకు సాగుతుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ కార్మికులకు, పేదలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. ఇళ్ల నిర్మాణానికి రూ. 5 లక్షలు వెంటనే మంజూరు చేయాలన్నారు. అర్హులందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వాలన్నారు. పెద్ద ఎత్తున వ్యవసాయ కార్మికులు మహాసభలకు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, నాయకులు వెంకటేశ్వర్లు, జానయ్య, సైదాహుస్సేన్, అనీఫ్, నాగేంద్రచారి తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు విస్తరణ పనులకు ప్రజలు సహకరించాలి

నల్లగొండ టౌన్, డిసెంబర్ 22 ప్రభాతవార్త



పట్టణ సుందరీకరణలో భాగంగా పట్టణంలో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులకు ప్రజలు సహకరించాలని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి కోరారు. గురువారం పట్టణంలోని రోడ్డు నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర ్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. పట్టణాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల పనితీరుపై రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకుంటున్నారని తెలిపారు. ఎమ్మెల్యే వెంట కౌన్సిలర్లు మారగోని భవాని గణేష్‌గౌడ్, వట్టిపల్లి శ్రీనివాస్, సికిలంబట్ల భజరంగ్ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## అన్ని పండుగలకు ప్రాధాన్యతనిస్తున్న తెలంగాణ ప్రభుత్వం

మునుగోడు, డిసెంబర్ 22 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని కులాలు, మతాల పండుగలకు సమాన ప్రాధాన్యతనిస్తుందని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గురువారం పట ్టణంలోని సత్య ఫంక్షన్ హాల్‌లో క్రిస్మస్ పర్వదినం సందర్భంగా క్రైస్తవులకు దుస్తుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. పేదలు కూడా క్రిస్మస్ పండుగను సంతోషంగా జరుపుకునేలా కొత్త దుస్తులు అందిస్తున్నామని, అన్ని మతాల వారు తమ తమ పండుగలను సంతోషంగా జరుపుకోవాలన్నదే ప్రభుత్వ అభిమతమన్నారు. అందరి అభ్యున్నతిని కాంక్షిస్తూ అన్ని మతాలను ఐక్యం చేస్తూ సోదరభావంతో మెలిగేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఈ సందర్భంగా క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నిర్వహించిన విందు కార్యక్రమంలో పాల్గొని సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కర్నాటి స్వామియాదవ్, తహసీల్దార్ కృష్ణారెడ్డి, సర ్పంచ్ మిర్యాల వెంకన్న, కోఆప్షన్ ఎండి రఫీక్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అధికారులు పాల్గొన్నారు. అనంతరం పలువురు లబ్దిదారులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు.

## మురుగు నీటి కాలువ నిర్మాణ పనులు ప్రారంభం

మునుగోడు, డిసెంబర్ 22 ప్రభాతవార్త



మండల పరిధిలోని కిష్టాపురం గ్రామంలో ఎంపిటిసి నిధుల నుండి రూ. 4.80 లక్షలు నిధులు మంజూరు కావడంతో గురువారం గ్రామంలోని జంగాల కాలనీకి మురుగు నీటి కాలువ నిర్మాణ పనులను ఎంపిటిసి భీమనపల్లి సైదులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో పారిశుద్య పనులు నిర్వహించేందుకు నిధులు వినియోగిస్తున్నట్లు తెలిపారు. గ్రామాన్ని పరిశు భ్రంగా ఉంచాలని, తడి, పొడి చెత్తను పారిశుద్య కార్మికులకు అందజేసి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలన్నారు. మురుగు నీరు నిల్వ లేకుండా ప్రతి ఒక్కరు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నందిపాటి రాధా రమేష్, వార్డు సభ్యులు పంతంగి రజిత, బండమీది కృష్ణ, వడ్డేపల్లి మారమ్మ, నందిపాటి కృష్ణ, బోయ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని మతాల సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట

**.... ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య**

*నకిరేకల్,22 డిసెంబర్,ప్రభాతవార్త:*

అన్ని మతాల సంక్షేమానికి ప్రభుత ్వం పెద్ద పీట వేస్తుందని నికరేకల్ శాసనసభ్యులుచిరుమర్తి లింగయ్య అన్నారు. ప్రభుత్వం క్రైస్తవులకు ఇస్తున్న దుస్తుల పంపిణి కార్యక్రమాన్ని గురువారం నకిరేకల్ పట్టణంలోని శ్రీనివాస ఫంక్షన్ హాల్‌లో నిర్వహించినకార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై దుస్తులను పంపిణి చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన క్రిస్మస్ కేక్‌ను కట్‌చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ ప్రేమ విందుకు 2లక్షల రూపాయలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అన్ని మతాలవారిని గౌరవిస్తూ ప్రభుత్వ పరంగా పండుగలను నిర్వహిస్తున్న ఘనత సిఎం కెసిఆర్‌కి దక్కిందని అన్నారు.



## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

**...... పిల్లి రామరాజుయాదవ్**



*తిప్పర్తి,22 డిసెంబర్,ప్రభాతవార్త:*

మండలంలోని ఇండ్లూరుకి చెందిన మామిడి ఎల్లయ్య అనారోగ్యంతో మరణించగా, గురువారం బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ టౌన్‌ప్రెసిడెంట్, ఆర్‌కెఎస్ ఫౌండేషన్‌చైర్మన్ పిల్లి రామారాజు యాదవ్ ఎల్లయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందించి తన ప్రగాడ సానుభూతి తెలిపారు. అదేవిదంగా అదేగ్రామానికి చెందిన మూర్త ముత్తయ్య అనారోగ్యంతో మరణించగాఆయన చిత్రపటానికి పల్లి రామరాజు యాదవ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్య క్రమంలో మాజి సర్పంచ్‌లు ఏపూరి సైదులు, పెరం వెంకన్న ఉపసర్పంచ్ పోలెబోయిన శ్రీను, వార్డు మెంబర్ పల్లి శ్రీను, పిల్లి శంకర్, ఆవుల జనయ్య, గడ్డంమీది గురువయ్య, పిల్లి కృష్ణ, జక్కల రవి, ఆదిత్య, శ్యామ్‌కుమార్, ఆర్‌కె. శంకర్, బోల్లం సురేష్ , తదితరులు పాల్గొన్నారు.



## షీటీం ఆధ్వర్యంలో అవగాహనా సదస్సు

*కొండమల్లేపల్లి,22డిసెంబర్,ప్రభాతవార్త:*



కొండమల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో ప్రధానోపాద్యాయులు అధ్యక్షతన గురువారం దేవరకొండ డివిజన్ షీటిం సబ్ ఇన్‌స్పెక్టర్ సాలకమ్మ ఆధ్వర్యంలో బాలబాలికలపై జరుగుతున్న అన్యాయాలపై కళాబృందంచే అవగాహన కార్యక్రమం నిర్వహించారు. హెడ్ కానిస్టేబుల్ హెడ్ కానిస్టేబల్ కళాబృందానికి అధ్యక్షత వహించగా వారు విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో షీటిం కానిస్టేబుల్ నాగార్జున, చేరుపల్లి శ్రీనివాస్, కొర్రా లోక్యా నాయక్, శ్రీనివాసులు , సౌజన్య, నీరజ , జనార్ధన్‌రెడ్డి, నల్ల నర సింహ, శ్రీపతిరావు, దేవకుమార్, జగదీష్, సూర్య, సైదానాయక్; అక్కిరెడ్డి సరస్వతి, మంజుల , రమాదేవి, లింగారెడ్డి, వెంకటేశ్వర్లు, ఎబినైజర్, తదితరులు పాల్గొన్నారు.

## గీత మృతి బాధాకరం

**..... ఎమ్మెల్యే రవీంద్రకుమార్**

*కొండమల్లేపల్లి,22డిసెంబర్,ప్రభాతవార్త:*



కొండ మల్లేపల్లి యమండల కేంద్రానికి చెందిన నల్లగసు గీత మృతి బాదాకరం అని నల్లగొండ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం ఆయన గీత మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కేసాని లింగారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రమావత్‌దస్రు నాయక్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు అబ్బాన బోయిన శ్రీను , పట్టణ అధ్యక్షుడు ఎలిమెనేటి సాయి, ఉప సర్పంచ్ గంధం సురేష్, బొడ్డుపల్లి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో రాజీ పడేదిలేదు

**...... నకిరేకల్ పట్టణ రూపురేఖలు మార్చడమే లక్ష్యం**

**...... ఎమ్మెల్యే చిరమర్తి లింగయ్య**

*నకిరేకల్,22 డిసెంబర్,ప్రభాతవార్త:*



అభివృద్ధిలో రాజీ పడేదిలేదని నకిరేకల్ పట్టణ రూపురేఖలు మార్చడమే తన లక్ష్యమని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు. గురువారం నకిరేకల్ పట్టణంఎర్రకుంటలో 1కోటి రూపాయల వ్యయంతో చేపట్టనున్న 2వ వైకుంఠధామం పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ పట్టణంలోని ప్రతి పెండింగ్ పనిని పూర్తి చేసే బాధ్యతతనదేనని స్పష్టం చేశారు. పక్కా ప్రణాళికతో పట్టణాన్ని అభివృద్ధి చేస్తామని పట్టణ ప్రజలు తలెత్తుకుని తిరిగేలా, అభివృద్ధి లో అగ్రగామిగా నిలుపుతామని అన్నారు. 22కోట్లతో రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించామని, 32కోట్ల తో 100 పడకల హాస్పిటల్‌కు శంకుస్థాపన చేశామని అన్నారు. మహిళకోసం వెజ్ నాన్‌వెజ్ మార్కెట్ పనులు మొదలయ్యాయని, నిరుపేదలకు 3లక్షల రూపాయల ఇండ్లు నిర్మిస్తామని తెలిపారు.

## హామీలు మరిచిన ప్రభుత్వం

**.... నేరవేరని పేదల సొందింటి కల**

**....... గుండా జలంధర్‌రెడ్డి**

*నకిరేకల్,22 డిసెంబర్,ప్రభాతవార్త:*



మాజి ముఖ్యమంత్రి కీ.శే. డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా అర్హులైన పేదలను గుర్తించి పార్టీలకతీతంగా ఇందిరమ్మ ఇండ్లు కేటాయించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని నకిరేకల్ నియోజకవర్గ యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడు గుండా జలంధర్‌రెడ్డి అన్నారు. స్థలాలు ఉన్న నిరుపేదలకు ఇంటి నిర్మాణం కోసం 5లక్షల రూపాయలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ స్థలం ఉన్న పేదలకు ఇంటినిర్మాణానికి 5లోల రూపాలయ ఇస్తానని ఎన్నికల ముందు హామి ఇచ్చిన సిఎం కెసిఆర్ ఇంతవరకు ఆ హామి నెరవేర్చలేదని అన్నారు. వంద ఎకరాల్లో కెసిఆర్‌కు ఫాంహౌజ్ , ఎమ్మెల్యేలకు విలాసవంతమైన భవనాలు ఉండొచ్చుకాని ,పేదలకు ఇండ్లు ఉండకూడదా అని ప్రశ్నించారు. ప్రజల ఓట్లతో గెలిచిన సిఎం, ప్రజలను విస్మరిస్తున్నారని ఇది ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో గద్దె దించి తప్పకుండా బుద్ధి చెబుతామని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ మాయ మాటలకు ఇంక మోసపోవద్దని , రానున్న రోజుల్లో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ అని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పేదవాడికి సొంత ఇల్లు ఇచ్చి వారి కల నెరవేరుస్తుందని అన్నారు.

## న్యూవిజన్ విద్యార్థుల ప్రతిభ

*నకిరేకల్,22 డిసెంబర్,ప్రభాతవార్త:*



శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ హైద్రాబాద్‌వారు నిర్వహించిన మ్యాథ్స్ అండ్ సైన్స్ ఒలంపియాడ్‌లో స్థానిక న్యూవిజన్ పాఠశాలకు చెందిన 12మంది వివిద తరగతుల విద్యార్థులు స్టేట్ , జిల్లా ప్రథమ, ద్వితీయ ర్యాంకులు సాధించారని పాంఠశాల ప్రిన్సిపాల్ బి. అశోక్ కుమార్ తెలిపారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఎస్‌ఆర్‌ఎఫ్ అకాడమి వారు రవీంద్ర భారతి ఆడిటోరియంలో అవార్డులు, ప్రశంసా పత్రాలతో ఎఐటి వరంగల్ డైరెక్టర్ , జబర్ధస్త్ టీం అప్పారావు సన్మానించారు. విద్యార్థులు మరిన్ని విజయాలు సాధించాలని ఉపాధ్యాయులు ,తల్లిదండ్రుల ఆకాంక్షించారు.

## పిజి కోర్సులలో ప్రవేశానికి స్పాట్ అడ్మిషన్లు

*నల్లగొండ కల్చరల్,22 డిసెంబర్,ప్రభాతవార్త:*

నల్లగొండ పట్టణంలోని సిద్దార్థ పిజి కళాశాలలో 2022-23విద్యా సంవత్సరానికి గాను పిజి వివిద కోర్సులలోప్రవేశానికి నేడు కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఆకాడమి డైరెక్టర్ గుండెబోయిన జినయ్య సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఎమ్మెస్సీ బోటనీ, జువాలజీ, పిజిక్స్. మాథ్స్, ఎంఏ తెలుగు, పొలిటికల్ సైన్స్ కోర్సుల్లో సీట్లు ఉన్నట్లు వారు పేర్కొన్నారు. డిగ్రీలో ఉత్తీర్ణులై అభ్యర్థులునేడు ఉదయం 10గంటలకు ఒరిజినల్ సర్టిఫికెట్‌లతో హాజరు కావాలని తెలిపారు.

## ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

*నడిగూడెం, డిసెంబర్ 22 ప్రభాతవార్త*

స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో గురువారం జాతీయ గణిత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ సిహెచ్. ధనవిజయలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ రవికృష్ణ, ఉపాధ్యాయులు శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గణిత శాస్త్ర అభివృద్ధికి నూతన సిద్ధాంతాలు, సూత్రాలను రూపకల్పన చేయడంతో రామానుజన్ చేసిన కృషి ఎనలేనిదన్నారు. అన్ని సబ్జెక్టులతో గణిత శాస్త్రానికి సంబంధం ఉంటుందన్నారు. విద్యార్థులు గణిత మేధావులుగా తయారు కావాలన్నారు. ఈ సందర్భంగా తయారు చేసి ప్రదర్శించిన గణిత ఎగ్జిబిట్స్ ఆకట్టుకున్నాయి. విద్యార్థులు, ఉపాధ్యాయులు తిలకించారు. కరివిరాల మోడల్ స్కూల్‌లో రామానుజన్ జయంతి సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస, క్విజ్ పోటీలు నిర్వహించారు. విద్యార్థులు వివిధ గణిత ఆకృతులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ షరీఫ్, ఉపాధ్యాయులు ఎ. వెంకటేశ్వర్లు, సుజాత, మాణిక్యమ్మ, సునీత, సుజాత, వీరబాబు, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మంలో జరిగే వ్యకాస మహాసభలను విజయవంతం చేయాలి

కట్టంగూర్, డిసెంబర్ 22 ప్రభాతవార్త

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మూడవ మహసభలు ఈ నెల 29,30,31 తేదిలలో ఖమ్మంలో నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య తెలిపారు. గురువారం మండలకేంద్రంలో జరిగిన జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం బొజ్జ చిన వెంకులు.అధ్యక్షతన జరిగిన సందర్భంగా రాష్ట్ర మహసభల పోస్టర్‌ను విడుదలచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు రెక్కలె ఆస్తిగా చేమట చుక్కలె పెట్టుబడిగా గోడ్డు చాకిరి మొత్తం సమాజానికి తిండి అందిస్తున్న వ్యవసాయ కార్మిక వర్గానికి ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వల్ల అర్ద ఆకలితో అలమటిస్తున్నారని అందోళన వ్యక్తం చేశారు.ఈనెల 29న లక్ష మంది వ్యవసాయ కార్మికులతో బహిరంగ సభ నిర్వహిస్తున్నామని కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ హాజరుకానున్నారన్నారు. ఈసమావేశంలో



జిల్లా నాయకులు కత్తుల లింగస్వామి, పిల్లుట్ల సైదులు,చింతపల్లి లూర్థుమారయ్య, మన్నె బిక్షం,అంకేపాక సైదులు, గండమల్ల రాములు పాల్గొన్నారు.

# రేషన్ ఇక మిషన్ పైనే

## డిటి రఘునందన్

డిండి, డిసెంబర్ 22 ప్రభాతవార్త

చౌకదుకాణాలను సాంకేతిక పరిపుష్టి చేయడానికి కృషి జరుగుతుందని పౌర సరఫరాల శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహశీల్దార్ మాచన రఘునందన్ స్పష్టంచేశారు. గురువారం ఆయన డిండి మండలంలోని పలు గ్రామాల్లో చౌకదుకాణాలను, బయోమెట్రిక్ యంత్రాలు ఎలా పని చేస్తున్నాయో పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరాజుపల్లి, గోనబోయినపల్లిల్లో బయోమెట్రిక్ యంత్రాలను వచ్చే మాసం నుంచి ప్రారంభం చేస్తున్నట్లు చెప్పారు. ఇందుకోసం సిగ్నల్ వ్యవస్థను ప్రయోగాత్మకంగా అమలు చేశారు. ఇప్పటివరకు మానవ నియంత్రణలో ఉన్న ఈచౌకదుకాణాలు ఇక మీదట బయోమెట్రిక్ యంత్రం ద్వారా రేషన్



ఇవ్వడం జరుగుతుందన్నారు.తద్వారా రేషన్ అక్రమాలకు పూర్తిగా చెక్‌పెట్టడం జరుగుతుందని చెప్పారు. డీటీవెంట పౌర సరఫరాల శాఖ సాంకేతిక విభాగం అధికారులు తాటిపాముల శ్రావణ్‌కుమార్,సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమ పరిధిలోని అన్ని గ్రామాలకు విద్య, వైద్యం

## నాగార్జున సిమెంట్ పరిశ్రమ ఎండి కలిదిండి గౌతమ్

మట్టంపల్లి డిసెంబర్ 22 ప్రభాతవార్త

పరిశ్రమ స్థాపించిన నాటి నుండి నేటి వరకు పరిశ్రమ పరిధిలోని గ్రామాలలో విద్య, వైద్యానికి ఎంతో ప్రాముఖ్య త ఇస్తున్నామని ఎన్‌సిఎల్ పరిశ్రమ ఎండి కలిదిండి గౌతమ్ అన్నారు. గురువారం పరిశ్రమ స్థాపించి 39 సవత్స రాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశ్రమను 200 టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో ప్రారంభించి నేడు 3 వేల మిలియన్ టన్నుల ఉత్పత్తికి పెంచమన్నారు. పరిశ్రమ పరిధిలో 3వేల మందికి ఉపాధి కల్పిస్తున్నామన్నారు. నిరుపేద విద్యార్థులకు చ దువు విషయంలో ఆర్థిక ఇబ్బందులు ఉండకూడదని పరిశ్రమ పరిధిలోని అన్ని గ్రామాలకు విద్య, వైద్యం అందేజేస్తున్నామని వాటికి సంవత్స రానికి సుమారు రూ.3.05 కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. పాఠశాల, కళాశాలలో 1300 మంది పిల్లలు ఉంటే అందులో 1000 మంది పిల్లలు పరిశ్రమ పరిధిలోని గ్రామాల పిల్లలేఅని చదువులో ముందుండే పిల్లలకు ప్రతి సంవత్స రం ప్రోత్సా హాకాలు అందజేస్తున్నామన్నారు. అదేవిధంగా మొక్కల పెంపకాని కి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నామని, పరిశ్రమ ద్వారా వివిధ పన్నుల రూపంలో సంవత్స రానికి రూ.400 కోట్లు చెల్లిస్తున్నామన్నారు. ముందుగా పరిశ్రమ




వ్యవస్థాపకులు కలిదిండి రామచంద్రరాజు విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాని ్న నిర్వహించారు. సాయంత్రం పరిశ్రమ ఆడిటోరి యం ఆవరణలో నిర్వహించిన సాంస్కృతిక కార ్యక్రమాలు పలువురిని అలరించాయి. ఈ కార ్యక్రమంలో పరిశ్రమ ఈడి ప్రసాదరావు, ప్రెసిడెంట్ ఎస్.చక్రధర్, జిఎం హెచ్‌ఆర్ సతీష్, సీనియర్ మేనేజర్ దస్తగిరిరెడ్డి, డాక్టర్ శ్రీహరిరావు, చెన్నూరు విజయ్‌కుమార్, కేశవరాజు, శ్రీనివాసాచార్యులు, కె.ఎస్.ఎన్.రాజు, పరిశ్రమ, ఉద్యోగులు,కార్మి కులు పెద్ద సంఖ్యలో పాల్గొనా ్నరు.

# మోడల్ స్కూల్ ఎదుట ఎస్‌ఎఫ్‌ఐ వినూత్న నిరసన

దామరచర్ల డిసెంబర్ 22 ప్రభాతవార్త

మండలంలోని ఆదర్శ పాఠశాల ఎదుట గురువారం చెట్ల ఆకులు తింటూ ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు వినూత్న నిరసనకార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేష్, కంబంపాటి శంకర్‌లుమాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న గురుకుల, కస్తూరిబాగాంధీ, ఆదర్శ పాఠశాలల్లో సమస ్యలపై అధ్యయన యాత్రచేపట్టామని అందులో భాగంగా ఆదర్శ పాఠశాలలో పరిశీలించగా అనేక సమస్యలు విదా ్యర్థులు వెలిబుచ్చారని అన్నారు. మధ్యాహ్న భోజనం సక్రమంగా అమలు చేయకపోవడమేగాక విద్యార్థినిలను బూతు మాటలతో నానా ఇబ్బందులు పెడుతున్న ప్రిన్సిపాల్ వైఖరిపై విద్యార్థినిలు వారి బాధలు వెలిబుచ్చారని, ఇలాంటి ప్రిన్సిపాల్‌ను తక్ష ణమే సస్పెండ్ చేయాలని, లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఉద్యమిసా ్తమనా ్నరు. మెను సక్రమంగా అమలు చేయని తీరుపై నిరసిస్తూ కంచాలలో చెట్ల ఆకులను



వేసుకొని తింటూ నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కొర్ర సైదనాయక్, ముడావత్ జగన్, మండలకార్యదర్శి దీరావత్ వీరన ్న, మోహన్ తదితరులు పాల్గొ న్నారు.

# తవిడబోయిన సోమయ్యకు కన్నీటి వీడ్కోలు

## పలువురి నేతల ఘన నివాళులు



కట్టంగూర్, డిసెంబర్ 22 ప్రభాతవార్త

నిజామాబాద్ జిల్లా దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్‌గా పనిచేస్తున్న మండలంలోని ఈదులూరు వాసి తవిడబోయిన సోమయ్య మృతికి పలువురు నాయకులు సంతాపం వ్యక్తం చేసి ఘనంగా నివాళులర్పించారు. కాగా మృతుడు సోమయ్య ఈదులూరు ఎంపిటిసి తవిడబోయిన భవాణీకి బావ. సోమయ్య మృతికి వివిధ పార్టీల నాయకులు తమ ప్రగాఢ సంతాపాన్ని,సానుభూతిని వ్యక్తంచేశారు. గురువారం ఈదులూరులో అంత్యక్రియలు నిర్వహించారు. సంతాపం వ్యక్తంచేసిన వారిలో జడ్పీటిసి తరాల బలరామ్,నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నరసింహ, ఎంపిటిసి బీరెల్లి రాజ్యలక్ష్మి ప్రసాద్,మల్లేబోయిన శ్రీలత కృష్ణ, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు గాజుల బుచ్చమ్మ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పొన్న అంజయ్య,ఇప్పలపల్లి శ్రీను,సైదులు,అంతటి శ్రీను, రెడ్డిపల్లి మనోహర్, బొల్లెద్దు యాదయ్య, గోగు బాలసైదులు పాల్గొన్నారు.

దైద,సుంకరబోయిన ఘన నివాళులు... కాగా మృతుడు సోమయ్యకు టిపిసిసి నాయకులు దైద రవీందర్, సుంకరబోయిన నర్సి ంహలు వేర్వేరుగా వచ్చి ఘనంగా నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్, డిసిసి జిల్లా కార్యదర్శి మాద లింగస్వామి, వల్లపు శ్రీనివాస్‌రెడ్డి, పెద్ది బాలనరి ్సంహగౌడ్, బెల్లి సుధాకర్, బొడ్డుపల్లి సైదులు, ముక్కాముల శేఖర్, మేడి విజయ్, కొంపెల్లి లక్ష్మయ్య, దాసరి సతీష్, దాసరి లక్ష్మయ్య,బీసం మహేష్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

మట్టంపల్లి డిసెంబర్ 22 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి క్షేత్రంలోని శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ని ర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తులనడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలోపాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట ్టపల్లిరావు, కార్య నిర్వహణ అధి కారి సిరికొండనవీన్,అర్చకులపద్మనాభాచార్యులు బ దరీనారాయణ చా ర్యుల ు,లక్ష్మినర్సి ంహమూ ర్తి, ఆ ం జ ్యనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడు జిల్లా కేంద్రంలో బిఆర్‌ఎస్ ధర్నా

కట్టంగూర్; డిసెంబర్ 22 ప్రభాతవార్త

జిల్లా కేంద్రమైన నల్లగొండలో కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక, రైతు వ్యతిరేక విధానాలపై ఈనెల 23న శుక్రవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట బిఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించనున్నట్లు బిఆర్‌ఎస్ మండలపార్టీ అధ్యక్షులు ఉట్కూరి ఏడుకొండలు ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ శ్రేణులు పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి



**భువనగిరి, డిసెంబర్ 22 ప్రభాతవార్త :**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు పెండింగ్‌లో ఉన్న 2200 కోట్ల స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ భువనగిరి నగరశాఖ ఆద్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నల్గొండ విభాగ్ ఎస్ఎఫ్‌డి కన్వీనర్ సామల సాయికుమార్ పాల్గొని మాట్లాడుతూ 2200 కోట్ల స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని అన్నారు. ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, సంక్షేమ హాస్టళ్లలో మౌళిక వసతులు కల్పించాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న బోజన పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనియడల రాబోయే రోజుల్లో ఏబివిపి ఆద్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సాయి, కిషోర్, మణికంఠ, గౌతమి, సంజన, శిరీష, కార్యకర్తలు మరియు వివిధ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# గణితంను ఇష్టపడి చదివితే విద్యార్థులు ఉన్నతంగా రాణిస్తారు

**- ఎంఈవో బాలాజీ**



**దామరచర్ల డిసెంబర్ 22 ప్రభాతవార్త**

విదా ్యర్థులు గణితంను ఇష్టపడి చదివితే భవిష్యత్‌లో ఉన్నతంగా రాణిస్తారని మండల విదా ్యధికారి ఎం.బాలాజీనాయక్ అన్నారు. శ్రీనివాసన్ రామానుజన్ జయంతి సందర్భంగా జాతీయ గణిత దినోత్సవాన్ని గురువారం మండలంలోని కొండ్రపోల్ హైస్కూల్‌లో ఘనంగా నిర్వహించారు. రామానుజన్ చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా విచ్చేసిన ఇంఛార్జ్ తహసిల్దార్ అబ్దుల్ ఖాదర్, ఎండివో కృష్ణమూర్తిలు మాట్లాడుతూ విదా ్యర్థులు గణితాన్ని ఇష్టపడేలా అభ్యసన వాతావరణాన్ని రూపొందించాలని, గణితంలో ఉన్న అపోహలను, సందేహాలను నివృత్తి చేస్తూ విద్యార్థులను భాగస్వామ్యం చేసేందుకు ఉపాధ్యాయులను ప్రోత్సహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స ప్రధానోపాధా ్యయులు ఆర్.బీమ్లానాయక్, పద్మశ్రీ, రాంబాయి, సైదులు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనివాస రామానుజన్ హైస్కూల్లో ॥వ వార్షికోత్సవ వేడుకలు

**భువనగిరి, డిసెంబర్ 22 ప్రభాతవార్త :**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు పెండింగ్‌లో ఉన్న 2200 కోట్ల స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ భువనగిరి నగరశాఖ ఆద్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నల్గొండ విభాగ్ ఎస్ఎఫ్‌డి కన్వీనర్ సామల సాయికుమార్ పాల్గొని మాట్లాడుతూ 2200 కోట్ల స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని అన్నారు. ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, సంక్షేమ హాస్టళ్లలో మౌళిక వసతులు కల్పించాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న బోజన పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనియడల రాబోయే రోజుల్లో ఏబివిపి ఆద్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సాయి, కిషోర్, మణికంఠ, గౌతమి, సంజన, శిరీష, కార్యకర్తలు మరియు వివిధ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. **భువనగిరి మండలంలోని వడపర్తి గ్రామంలో** శ్రీనివాస రామానుజన్ ఇంగ్లీ మీడియం హైస్కూల్‌లో గురువారం పాఠశాల 11వ వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. పాఠశాల వార్షికోత్సవ వేడుకలతో పాటు గణిత దినోత్సవ వేడుకలు, సైన్స్ ఫెయిర్ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భువనగిరి ఎంఈఓ బి.లక్ష్మినారాయణ హాజరై సైన్స్ ఫెయిర్‌ను ప్రారంభించి మాట్లాడారు. నేటి సమాజంలో నవభారత నిర్మాతలు విద్యార్థులని అన్నారు.



గ్రామ సర్పంచ్ ఎలిమినేటి కృష్ణారెడ్డి మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ స్కూల్ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఎంతో నాణ్యమైన విద్యను అందిస్తుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ దాసరి శ్రీరాములు, గ్రామ ఉపసర ్పంచ్ బొబ్బిలి మనెమ్మ, రాములు యాదవ్, స్కూల్ డైరెక్టర్లు పాండాల రాజకుమార్ గౌడ్, దొమ్మాటి శ్రీశైలం, ఉపాద్యాయులు బి.రజినీకాంత్, డి.వెంకటేశం, భాస్కర్, పుణ్యవతి, భవాణి, ఉపాద్యాయ బృందం, వార్డు సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# టిఎస్‌యుటిఎఫ్ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**భువనగిరి, డిసెంబర్ 22 ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆద్వర్యంలో రామన్నపేట మల్లికార్జున ఫంక్షన్ హాల్‌లో ఈ నెల 24న జరుగుతున్న టీఎస్ యుటిఎఫ్ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షులు ముక్కెర్ల యాదయ్య పిలుపునిచ్చారు. ఈ జిల్లా మహాసభల్లో విద్యారంగం పైన, ఉపాధ్యాయ సమస్యలపైన చర్చించి తీర్మానాలు చేసి భవిష్యత్ కర్తవ్యాలను నిర్ణయించుకుంటామని తెలిపారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, ప్రముఖ సాహితీవేత్త కూరెళ్ల విఠలాచార్యులు, టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అద్యక్షులు కె.జంగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి, రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ రాములు, సిహెచ్ దుర్గభవాణి, రాష్ట్ర కార్యదర్శి ఎం.రాజశేఖర్‌రెడ్డి, జి.నాగరాణి, ప్రజా సంఘాల నాయకులు హాజరవుతారని తెలిపారు. ఇట్టి ప్రాముఖ్యతగల మహాసభలకు అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా పట్టణంలో పాఠశాలల్లో ఉపాద్యాయులను ఈ మహాసభలకు ఆహా ్వనించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సరోజ, పట్టణ అద్యక్షులు కె.శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యక్షులు ఎస్.విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

**భువనగిరి, డిసెంబర్ 22 ప్రభాతవార్త :**

కేంద్ర ప్రభుత్వం ప్రతీ సంవత్సరం మైనార్టీ విద్యార్థులకు ఇచ్చే ప్రీమెట్రిక్ స్కాలర్షిప్‌లను 1 నుండి 8వ తరగతి వరకు విద్యార్థులకు రద్దు చేయడాన్ని మరియు పిహెచ్‌డి చేసే విద్యార్థులకు ఇచ్చే మౌలానా ఆజాద్ ఫెల్లోషిప్‌ను రద్దు చేయడానికి నిరసనగా వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ ఆద్వర్యంలో భువనగిరి పట్టణంలోని బాబు జగ్జీవన్‌రాం చౌరస్తా వద్ద కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేసి రాస్తారోకో నిర్వహించారు. వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ అతహార్ మీడియాతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పేద విద్యార్థులకు రావలసిన స్కాలర్షిప్ రద్దు చేయడం సిగ్గుచేటు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం పేద ప్రజలకు విద్యను దూరం చేస్తూ కేవలం కార్పోరేట్ వ్యవస్థకే కొమ్ము కాస్తుందని వాపోయారు. వెంటనే ప్రిమెట్రిక్ స్కాలర్షిప్ మరియు మౌలానా అజాద్ ఫెలోషిప్ పునరుద్దరణ చేసి పేద విద్యార్థులను ఆదుకోవాలని అతహార్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షులు సాయి నివాస్, పట్టణ



మైనార్టీ అధ్యక్షులు వాహేద్, పట్టణ యూత్ అధ్యక్షులు ఆమెర్, యూత్ కార్యదర్శి రాఖేష్, నాయకులు అనీల్, సోహైల్, వెంకట్, రేవంత్, ఆజం, శైబాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిహామి పథకాన్ని తప్పుదోవ పట్టిస్తున్న కేంద్రం

**అడ్డగూడూర్, డిసెంబర్ 22 ప్రభాతవార్త :**

దేశ వ్యాప్తంగా ఉపాధిహామి పథకాన్ని బిజెపి కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసే దిశగా ప్రయత్నం చేస్తుందని, ఉపాధిహామి పథకం విషయంలో రాష్ట్ర సర్కారుపై అబాండాలు వేస్తూ ప్రజలను, రైతులను తప్పుదోవ పట్టిస్తుందని బిఆర్ఎస్ ఆద్వర్యంలో శుక్రవారం నిరసన కార్యక్రమానికి విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి ఒక ప్రటకనలో తెలిపారు. రాష్ట్రవా ్యప్తంగా మున్సిపల్ శాఖ మంత్రి కెటిఆర్ పిలుపు మేరకు తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ ఆదేశానుసారం జిల్లా కేంద్రంలో ఉపాధి హామి పథకంలో భాగంగా రైతులు నిర్మించుకుంటున ్న పంట ఆరబోత కళ్లాలపై కేంద్ర ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా చేపట్టే నిరసన ధర్నాను విజయవంతం చేయాలని మండల రైతులు బాగస్వాములు కావాలని కోరారు.

# రైతులకు అండగా ఉంటాం : కుంభం

**భువనగిరి, డిసెంబర్ 22 ప్రభాతవార్త :**

రైతులకు అండగా ఉంటామని డిసిసి అధ్యక్షులు కుంభం అనీల్‌కుమార్ రెడ్డి అన్నారు. గురువారం భువనగిరి పట్టణం రాయగిరిలో ఆర్ఆర్ఆర్ భూ సర్వే చేపట్టడానికి వచ్చిన అధికారులను అడ్డుకున్న భూ నిర్వాసిత రైతులను అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తరలించగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కుంభం అనీల్‌కుమార్‌రెడ్డి భువనగిరి టౌన్, రూరల్ పోలీస్ స్టేషన్‌లో బొమ్మలరామారం పోలీస్ స్టేషన్‌లో బాధిత రైతులను, నాయకులను కలిసి పరామర్శించి వారికి అండగా ఉంటామని హామి ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడరతూ నోటీసులు ఇవ్వకుండా, రైతుల సమక్షంలో చేయాల్సిన భూ సర్వే రైతుల అరెస్టు చేసి అధికారులు సర్వే చేస్తున్నారని అధికారులపై మండిపడ్డారు. రైతులు విలువైన భూములు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాయగిరిలో రైతులు భూములు కోల్పోవడం ఇది నాలుగోసారి అన్నారు. దాదాపు 150 మంది రైతులకు సంబందించి 280 ఎకరాల భూములు రీజినల్ రింగ్‌రోడ్డు నిర్మాణం పేరుతో కోల్పోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్‌కుమార్, తంగళ్లపల్లి రవికుమార్, బర్రె జహంగీర్, యాదగిరి, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.



# శ్రీనివాస రామానుజన్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి

**గుండాల, డిసెంబర్ 22 ప్రభాతవార్త :**
ప్రతీ విద్యార్థి శ్రీనివాస్ రామానుజన్‌ను స్ఫూర్తిగా తీసుకుని గణితంలో పట్టు సాధించాలని జిల్లా విదా ్యశాఖ అధికారి కె.నారాయణరెడ్డి అన్నారు. గురువారం ఆయన ప్రఖ్యాత గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస ్కరించుకుని కస్తూరిబా గాంధి బాలికల విద్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. గణిత మేధావుల్లో ఒకరైన గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ ఐఎం చిన ్న వయస్సులోనే గణితంపై ప్రతిభ కనబర్చారన్నారు. విద్యార్థులు గణితాన్ని చూసి బయపడకూడదని, ఫార్ములాలపై పట్టు సాధిస్తే సులువుగా గణితం చేయగలరన్నారు. అనంతరం గణితంలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులు డిఈఓ మెడల్స్ ప్రధానం చేశారు. అంతకుముందుకు శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వి.శ్రీధర్, కెజిబివి ఎస్ఓ ఆర్.విజయలక్ష్మి, సిఆర్‌పి దేవనబోయిన లింగయ్య, ఉపాద్యాయులు బాగ్య, శోభ, కౌశల్య, మంజూల పాల్గొన్నారు.



# ఆర్‌ఆర్‌ఆర్ బాధితుల రాస్తారోకో

**భువనగిరి, డిసెంబర్ 22 ప్రభాతవార్త :**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మున్సిపాలిటి పరిధిలోని రాయగిరి గుండా వెళ్లే రీజనల్ రింగ్‌రోడ్డు నిర్మాణం కోసం రెవెన్యూ అధికారులు గురువారం భూమి సర్వే చేపట్టారు. కాగా రాయగిరి గ్రామస్తులు అధికారులు, పోలీసులతో వాగ్వాదానికి దిగారు. తమకు నష్టపరిహారం చెల్లించకుండా సర్వే చేపట్టడం సరికాదని భూములు కోల్పోతున్న రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే వరంగల్-హైదరాబాద్ జాతీయ రహదారి నిర్మాణంలో, బస్వాపురం ప్రాజెక్టు కాల్వల నిర్మాణంలో, విద్యుత్ హైటెక్షన్ స్థంబాల నిర్మాణంలో బాగంగా రాయగిరి రైతులు భూములు కోల్పోయారని మరోసారి రీజనల్ రింగ్‌రోడ్ నిర్మాణం పెరుతో భూములను ప్రభుత్వం లాక్కోవాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్న కొద్దిపాటి భూమిని లాక్కుంటే తాము ఏమి చేసి బతకాలని మహిళలు కన్నీటిపర్యంతమయ్యారు. ఉదయమే కొంతమంది రైతులను అరెస్టు చేసి భువనగిరి రూరల్ పోలీస్ స్టేషన్‌కి తరలించారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాయగిరిలో రీజనల్ రింగ్‌రోడ్డు నిర్మాణం కోసం అధికారుల భూ సర్వే నేపద్యంలో గ్రామం వద్ద ఉదయం నుంచి ఉద్రిక్తత కొనసాగుతుంది. ఉదయాన్నే కొంతమంది రైతులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కాగా సర్వేకి వ్యతిరేకంగా జాతీయ రహదారి పక్కన బైఠాయించి రైతులు, మహిళా రైతులు నిరసన వ్యక్తం చేశారు. రైతులను, మహిళా రైతులను పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టు చేసే క్రమంలో మహిళా కానిస్టేబుళ్లకు రాయగిరి మహిళా రైతులకు మద్య స్వల్ప తోపులాట, వాగ్వాదం చోటుచేసుకంది. పోలీసులపై మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశ్రారు. వారిని బలవంతంగా పోలీస్ వాహనంలో స్టేషన్‌కి తరలించారు.





# ఉపాధిహామి పథకాన్ని తప్పుదోవ పట్టిస్తున్న కేంద్రం

**అడ్డగూడూర్, డిసెంబర్ 22 ప్రభాతవార్త :**
దేశ వ్యాప్తంగా ఉపాధిహామి పథకాన్ని బిజెపి కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసే దిశగా ప్రయత్నం చేస్తుందని, ఉపాధిహామి పథకం విషయంలో రాష్ట్ర సర్కారుపై అబాండాలు వేస్తూ ప్రజలను, రైతులను తప్పుదోవ పట్టిస్తుందని బిఆర్ఎస్ ఆద్వర్యంలో శుక్రవారం నిరసన కార్యక్రమానికి విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి ఒక ప్రటకనలో తెలిపారు. రాష్ట్రవా ్యప్తంగా మున్సిపల్ శాఖ మంత్రి కెటిఆర్ పిలువు మేరకు తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ ఆదేశానుసారం జిల్లా కేంద్రంలో ఉపాధి హామి పథకంలో భాగంగా రైతులు నిర్మించుకుంటున ్న పంట ఆరబోత కళ్లాలపై కేంద్ర ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా చేపట్టే నిరసన ధర్నాను విజయవంతం చేయాలని మండల రైతులు బాగస్వాములు కావాలని కోరారు.

# డైనింగ్ హాల్ నిర్మాణం ప్రారంభం

**ఆత్మకూర్(ఎం), డిసెంబర్ 22 ప్రభాతవార్త :**



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ.13 లక్షల 60 వేల నిధులతో మంజూరైన డైనింగ్ హాల్ నిర్మాణ పనులను ప్రాథమిక పాఠశాలలో వాటర్ సంప్ నిర్మాణ పనులు సర్పంచ్ జన్నయికొడె నగేష్ ప్రారంభించారు. పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం నిధులను కేటాయిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి యాస కవితా ఇంద్రారెడ్డి, మాజి సర్పంచ్ యాస లక్ష్మారెడ్డి, హౌసింగ ఏఈ దనలక్ష్మి, విద్యాకమిటి చైర్మన్‌లు కొరె బీరప్ప, ఎలిమినేటి భారతి, ప్రధానోపాద్యాయులు అరవిందరాయుడు, జంగారెడ్డి, వార్డు సభ్యులు కొరె మల్లేశం, ఉపాద్యాయులు ఉన్నారు.

# వెదజల్లె పద్ధతి ద్వారా అధిక దిగుబడి



**ఆత్మకూర్(ఎం), డిసెంబర్ 22 ప్రభాతవార్త :**
యాసంగిలో వరి వెదజల్లె పద్దతి ద్వారా వరిలో అధిక దిగుబడి పొందవచ్చని జిల్లా వ్యవసాయ అధికారి కె.అనురాధ అన్నారు. గురువారం మండలంలోని రహీంఖాన్‌పేట, కూరెళ్ల గ్రామాల్లో ఆమె నేరుగా వెదజల్లిన వరిపొలాలను పరిశీలించారు. వెదజల్లడం ద్వారా ఖరు ్చలు తగ్గి అదిక దిగుబడి సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎన్.శిల్ప, ఏఈఓ సౌమ్య, క్రాంతికుమార్, రైతులు కొత్త పురుశోత్తంరెడ్డి, కె.సంతోష్ ఉన్నారు.

# ఎస్‌ఎల్‌ఎన్‌ఎస్ కళాశాలలో గణిత దినోత్సవం




**భువనగిరి, డిసెంబర్ 22 ప్రభాతవార్త :**
శ్రీ లక్ష్మినరసింహస్వామి కళాశాలలో జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకుని గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ 135వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సంరద్భంగా కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు గణిత శాస్త్రంపై క్విజ్ మరియు వ్యాసరచన, ఉపన్యాస పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల గణిత విభాగ అధిపతి కె.కృష్ణయ్య, గణిత శాస్త్రాన్కి శ్రీనివాస రామానుజన్ చేసినటువంటి సేవలను గుర్తు చేసుకున్నారు. కడుపేదరికం నుండి ప్రపంచం ఆర్చర్యపోయేలాగా అనేక గణిత సూత్రాలను సిద్ధాంతాలను ప్రతిపాదించి భారతదేశం యొక్క కీర్తిని ప్రపంచం నలుమూలలా చాటిన గొప్ప వ్యక్తి శ్రీనివాస రామానుజన్ అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి.రమేష్, పి.బాల్‌రెడ్డి, డాక్టర్ బి.జగన్నాథ్, లక్ష్మిలత, అనూష, మారుతి, బి.పాండురంగం, మొదలగు అద్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆలయంలో ప్రత్యేక పూజలు

**గుండాల, డిసెంబర్ 22 ప్రభాతవార్త :**
మండల కేంద్రంలోని శిరిడి సాయిబాబా 16వ వార్షికోత్సవంలో భాగంగా గురువారం సామూహిక సాయి సత్యవ్రత వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజ కార్యక్రమంలో కూర్చున్నారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య, మాజి ఎంపిపి ద్యాప కృష్ణారెడ్డి, మాజి ఎంపిటిసి సుదగాని రాంచంద్రయ్య, ఆలయ కమిటి సభ్యులు కృష్ణయ్య, కుంచాల సుశీల అంజిరెడ్డి, చిందం ప్రకాష్, సిద్దారెడ్డి, ఆకుల సుగున, ఆవుల సురేందర్, సాయి, ప్రశాంత్, పొడిశెట్టి వెంకన్న, యాదగిరి తదితరులు పాల్గొనగా పురోహితులు శ్రీనివాసశర్మ ఆశీర్వచనం చేశారు.

# అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**బీబీనగర్, డిసెంబర్ 22 ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని వైస్ ఎంపిపి వాకిటి గణేష్‌రెడ్డి అన్నారు.



మండలంలోని కొండమడుగు గ్రామంలో గల చర్చ్‌లో క్రైస్తవుల కోసం ఏర్పాటు చేసి క్రిస్మస్ కిట్లను గురువారం ఆయన పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రైస్తవ సోదరులు క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకోవాలని ఆయన ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర ్పంచ్ కడెం లతా రాజేష్ బాబు, చర్చ్ పాధర్ క్రిష్టఫర్, ప్రసన్నకుమార్, మెండె బస్వయ్య, యేసు తదితరులు ఉన్నారు.

## వాయు కాలుష్యంపై చర్యలు తీసుకోవాలని వినతి

*భూదాన్‌పోచంపల్లి రూరల్, డిసెంబర్ 22 ప్రభాతవార్త :*

పురపాలక కేంద్రంలో గురువారం పోచంపల్లి మండల, పట్టణ వ్యాప్తంగా కెమికల్ కంపెనీలు వెదజల్లుతున్న వాయు కాలుష్యంతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందుల నేపద్యంలో కాలుష్య నివారణ కమిటి సభ్యుల, టిఆర్ఎస్ విద్యార్థి విభాగం చిలువేరు శేఖర్ ఆద్వర్యంలో ఎంపిపి మాడుగుల ప్రబాకర్‌రెడ్డిని కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చిలివేరు శేఖర్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా సాయంత్రం 6 తర్వాత వచ్చే కెమికల్ వాయువులతో ప్రజలు తీవ్రంగా అనారోగ్యాలకు గురవుతున్నారని తెలిపారు. వెంటనే ఇలాంటి కంపెనీలపై కఠిన చర్యలు తీసుకునే విధంగా కృషి చేయాలని ఎంపిపిని కోరారు. ఎంపిపి స్పందిస్తూ శుక్రవారం కెమికల్



కంపెనీల యజమాన్యాలతో సమావేశాన్ని ఏర్పాటు చేసి కాలుష్య నివారణ కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆదిమూలం శ్రీనివాస్, చింతకింది కిరణ్, ప్రవీణ్‌రెడ్డి, సర్పంచ్ కంటె రాములు, సీత కృష్ణ, వెంకట్‌రెడ్డి, వేముల సుమన్, మురళి, సన్ని తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణి

*మోటకొండూర్, డిసెంబర్ 22 ప్రభాతవార్త :*



మండల పరిధిలోని చాడ గ్రామానికి చెందిన లక్ష్మణ్ అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతుండడంతో ఆస్పటల్ ఖరు చ్చ నిమిత్తం ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునితా మహేందర్‌రెడ్డి సహకారంతో సిఎంఆర్ఎఫ్ చెక్కు రూ.లక్ష 40 వేలు మంజూరు కాగా గురువారం ఆలేరు నియోజకవర్గ యువజన నాయకులు నవీన్ గౌడ్ ఆద్వర్యంలో కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు పబ్బతి శ్రీధర్‌రెడ్డి, మల్గ సిద్దులు, వెంకటేశ్, మహమూద్, మురళి, నవీన్ గౌడ్, చంద్రయ్య, సుదర్శన్, సిద్దులు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## వీస్ ఆద్వర్యంలో ఉచిత మెగా వైద్య శిభిరం

*వలిగొండ, డిసెంబర్ 22 ప్రభాతవార్త :*




మండలంలోని జాలుకాల్వ గ్రామంలో దివీస్ లాబరేటరీస్ లిమిటెడ్ శాఖ మరియు జిల్లా హెల్త్ ఆఫీస్ ఆద్వర్యంలో సమన్వయంతో ఉచిత మెగా వైద్య శిభిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ మద్దెల సందీప్ చేతులమీదుగా ప్రారంభించి ఉచిత మందుల పంపిణి నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సబిత ఆద్వర్యంలో వైద్య బృందం గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ దివీస్‌వారు ఆయా గ్రామాలకు చేస్తున సేవలు, సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజిలు నిర్మించారని గ్రామ అభివృద్దికి తోడ్పడుతున్నానన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శివ, వార్డు సభ్యులు, దివీస్ సామాజిక బాద్యతా ఇంచార్జ్ వల్లూరి వెంకట్‌రాజు, సాయికృష్ణ, హెచ్ఈఓ పిహెచ్‌సి వెంకట్‌రమణ, సత్యవతి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్టేషన్‌ను తనిఖీ చేసిన డిఎస్పీ

*శాలిగౌరారం, డిసెంబర్ 22 ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను నల్లగొండ డిఎస్పీ వి. నరసింహారెడ్డి గురువారం సంద ర్శించారు. ఈ సందర్భంగా రి కార్డులను పరిశీలించి కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఐ రాఘవరావు, ఎస్ఐ సతీష్, సిబ్బంది పాల్గొన్నారు.

## పెండింగ్ స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలి

*భూదాన్‌పోచంపల్లి రూరల్, డిసెంబర్ 22 ప్రభాతవార్త :*

పురపాలక కేంద్రంలో గురువారం పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్‌లను వెంటనే విడుదల చేయాలని ఏబివిపి ఆద్వర్యంలో నేతాజి చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తూముకుంట సంజయ్ హాజరై ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న రూ.220 కోట్ల స్కాలర్‌షిప్‌లను మరియు ఫీజు రియంబర్స్‌మెంట్‌ను ఇంతవరకు విడుదల చేయకపోవడం దారుణమని ఆవేధన వ్యక్తం చేశారు. ప్రభుత్వ యూనివర్సిటీల్లో ఖాళిగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని, పాఠశాల విద్యార్థుల మాదిరిగానే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మద్యాహ్నబోజన పథకాన్ని అమలు చేయాలన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ఇవన్నీ పట్టించుకోకుండా విద్యార్థుల జీవితాలతో, విద్యావిధానంతో ఆటలాడుకుంటున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పోచంపల్లి టౌన్ సెక్రెటరీ నారి మదు, భువనగిరి టౌన్ సోషల్‌మీడియా ఇంచార్జ్ మల్లికార్జున్‌రెడ్డి, టౌన్ ఎక్జిక్యూటీవ్ మెంబర్ గణేష్, తేజ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి స్కూల్‌లో గణిత దినోత్సవం

*భూదాన్‌పోచంపల్లి రూరల్, డిసెంబర్ 22 ప్రభాతవార్త :*



పురపాలక కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో గురువారం గణిత పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ వంగూరి పాండు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పిల్లలు ఏర్పాటు చేసిన గణిత ఎక్జిబీషన్‌ను తిలకించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ గణిత శాస్త్రంలో చేసిన కృషి ప్రపంచానికి స్ఫూతిగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విద్యాసాగర్, అకాడమిక్ డైరెక్టర్ వంగూరి స్వాతి, ఉపాద్యాయులు అర్చన, సంధ్య, సుమలత, బాను, బాష, లలిత, శైలజ, ప్రియాంక పాల్గొన్నారు.

## బునాదిగాని కాల్వను పూర్తి చేయాలి

*ఆత్మకూర్(ఎం), డిసెంబర్ 22 ప్రభాతవార్త :*



మండలానికి సాగునీరు అందించి బునాదిగాని కాల్వ నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో నిర్వహించిన సిపిఐ మండల కౌన్సిల్ సమావేశంలో మాట్లాడారు. డిసెంబర్ 26న జరిగే పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని సభ్యత్వ నమోదుకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. మండల కార్యదర్శి జెల్ది రాములు, నాయకులు బొబ్బల లాల్‌రెడ్డి, మారుపాక వెంకటేశం, జిల్లా మహిళా అధ్యక్షురాలు గుర్రం రాజమణి, జక్క దయాకర్‌రెడ్డి, కె.సత్తయ్య, ఎండి.నయీం, యాస బుచ్చిరెడ్డి, వెంకటేశం, మల్లేశం ఉన్నారు.

## టిఎస్‌యుటిఎఫ్ నూతన కమిటి ఎన్నిక

*మోటకొండూర్, డిసెంబర్ 22 ప్రభాతవార్త :*

మండల కేంద్రంలోని టిఎస్‌యుటిఎఫ్ నూతన కమిటి జిల్లా ప్రధాన కార్యదర్శి మెరుగు సైదులు ఆద్వర్యంలో నిర్వహించారు. మండల శాఖ అధ్యక్షులు పల్లె సంజయ్, ప్రధాన కార్యదర్శిగా పరమేశ్వర్‌రావు, ఉపాధ్యక్షులుగా అంజయ్య, మహిళా ఉపాధ్యక్షులుగా అంజలి, కోశాధికారి పరమేశ్ ఎన్నికయ్యారు.

## ఘనంగా అయ్యప్పస్వామి మహాపడిపూజ

*మోటకొండూర్, డిసెంబర్ 22 ప్రభాతవార్త :*



మండల కేంద్రంలోని శ్రీరామలింగేశ్వరాలయంలో అయ్యప్పస్వామి సన్నిదానంలో కొరటికంటి వినోద్‌కుమార్ గౌడ్ స్వామి కుటుంబ సభ్యులు గురువారం అయ్యప్పస్వామి మహాపడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అయ్యప్పస్వామికి పంచామృతాలతో అభిషేకాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు వెంకట్‌మల్లేశ్ యాదవ్, రచ్చ శ్రీశైలం, వేధ పండితులు మణికంఠశర్మ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## భూ వివాదంలో వ్యక్తిపై దాడి

*అడ్డగూడూర్, డిసెంబర్ 22 ప్రభాతవార్త :*

మండలంలోని చౌళ్లరామారం గ్రామంలో మందుల పరుశరాములు, మందుల సోమన్న ఇరువురి మద్య భూ వివాదం ఏర్పడి మందుల పరుషరాములుపై మందుల సోమన్న ఇనుప రాడ్డుతో దాడి చేయగా తలపై, ఎడమ బుజంపై బలమైన గాయమవడంతో అడ్డగూడూర్ పోలీస్ స్టేషన్‌లో మందుల పరుషరాములు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి ధర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై జి.ఉదయ్‌కిరణ్ తెలిపారు. గ్రామంలో వరుసగా భూ వివాదాలు, దాడులు జరుగుతున్నాయని, దాడులకు పాల్పడే వారిపై కఠినమైన చర్యలు ఉంటాయని ఏదైనా సమస్య ఉంటే కోర్టు ద్వారా, పెద్ద మరుషుల ద్వారా పరిష్కరించుకోవాలే తప్ప నేరస్తులుగా మారొద్దని సూచించారు.

## ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు

*ఆత్మకూర్(ఎం), డిసెంబర్ 22 ప్రభాతవార్త :*

గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా మండలంలోని పల్లెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, స్థానిక సరస్వతీ విద్యాలయంలో గణిత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం దొడ్డి స్వామి, పంజాల నర్సయ్యలు గణిత శాస్త్రానికి శ్రీనివాస రామానుజన్ చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఐఎల్‌ఏ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

*గుండాల, డిసెంబర్ 22 ప్రభాతవార్త :*

ఇంటింటా పోషన అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో ఐఎల్‌ఏ ట్రెనింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల సూపర్‌వైజర్ షమిమ్ మాట్లాడుతూ బలహీనంగా ఉన్న నవజాత శిశువు సంరక్షణ, తల్లిపాల గురించి, అనుబంధ ఆహారం గురించి ప్రత్యేక దృష్టిసారించాలని కోరారు. రక్తహీనత, పరిశుభ్రతపై ఏఎన్ఎంలు, అంగన్వాడి కార్యకర్తలు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు, హెల్త్ సూపర్‌వైజర్లు నాగజ్యోతి, యాక్ పాష తదితరులు పాల్గొన్నారు

## అన్ని మతాలకు ప్రాధాన్యం

*శాలిగౌరారం, డిసెంబర్ 22 ప్రభాతవార్త*



సిఎం కెసిఆర్ అన్ని మతాలకు సమాన ప్రాధాన్యం ఇస్తున్నారని జడ్పీటీసి ఎర్ర రణీల, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ మామిడి తేజస్విని అన్నారు. అడ్లూరుగ్రామంలోని జ సిఎం చర్చిలో ప్రభుత్వం సరఫరా చేసిన క్రిస్మస్ కానుకలను క్రైస్తవులకు అందజేశారు. పలువురు మాట్లాడుతూ ఏసు ప్రభువు ఆశీస్సులు అందరిపై ఉండాలని ప్రార్థిస్తున్నామన్నారు. చేసి స్వీట్లు తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిడివో రేఖల లక్ష్మయ్య, ఫాస్టర్ ఫెలోషిప్ సెమెన్, బోడ ఇజ్రాయెల్, ఆశీర్వాదం, సాల్మన్ రాజు, శ్యాంబాబు, లాజర్, శ్యామ్సన్, బాలరాజు పాల్గొన్నారు.

# ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి

<u>*మునుగోడు, డిసెంబర్ 22 ప్రభాతవార్త*</u>

మునుగోడు ఉప ఎన్నికల్లో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ప్రధానంగా నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండా శ్రీశైలం డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న డిండి, బ్రాహ్మణ వెల ్లంల ప్రాజెక్టును పూర్తి చేసి నల్లగొండ, మునుగోడు, దేవరకొండ నియోజకవర్గాలకు తాగు, సాగు నీరు ఇవ్వాలని కోరారు. నియోజకవర్గంలో ఆయా గ్రామాలకు ఉన్న లింకు రోడ్లు పూర్తిగా గుంతలమయంగా మారడంతో ఆ గ్రామాల నుండి పట్టణ, జిల్లా కేంద్రాలకు రావాలంటే ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారన్నారు. లింకు రోడ్ల మరమ్మత్తుల కారణంగా గత కొన్ని నెలలుగా గ్రామాల్లోకి బస్సుల రవాణా సౌకర్యం నిలిచిపోయాయన్నారు. మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో సీసీ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణం చేపట్టి ప్రజా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి మిర్యాల భరత్,



యాసరాని శ్రీను, వడ్లమూడి హనుమయ్య, వేముల లింగస్వామి, యాట యాదయ్య, నారగోని నరసింహ, అంజయ్య, కొంక రాజయ్య, సాగర్ల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై జాగ్రత్తలు తీసుకోవాలి

<u>*అనంతగిరి, డిసెంబర్ 22 ప్రభాతవార్త*</u>

మండల పరిధిలోని అమీనాబాద్‌లోని ఉన్నత పాఠశాలను గురువారం డాక్టర్ శైలజ బృ ందం సందర్శించి విద్యార్థులను ఆరోగ్య సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం డాక్టర్ శైలజ మాట్లాడుతూ పిల్లలకు సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవాల్సి న జాగ్రత్తలను వివరించారు. వాతావరణంలో మార్పుల వలన జలుబు, దగ్గు, విషజ్వరాలు, అలసట, నీరసం ఉంటే అన్ని రకాల వ్యాధులు రాకుండా పరీక్షలు చేయించుకోవాలన్నారు. చలికాలంలో గోరువెచ్చటి నీరు, వేడి ఆహారం తీసుకోవాలన్నారు. బయటి ఆహారం తీసుకోకూడదని తెలియజేశారు. వెచ్చగా ఉండే దుస్తులను ధరించాలన్నారు. తప్పనిసరిగా ఆకుపచ్చని కూరగాయలు, పండ్లు తినాలని సూచించారు. చలికాలంలో కూడా రోగనిరోధకశక్తి పెరిగే విధంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పిల్లలకు ఎటువంటి సమస్యలున్నా వెంటనే వైద్య పరీక్షలు చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముత్తినేని



కోటేశ్వరరావు, ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు రజియా, హరినాధ్, శ్రీనివాసరావు, వైద్యులు ప్రశాంతి, ఎఎన్ఎం కృష్ణాదేవి, ఆశా వర్కర్ లక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయితి భవనాన్ని ప్రారంభించిన

## ఎమ్మెల్యే రవీంద్రకుమార్

<u>*కొండమల్లేపల్లి,22డిసెంబర్,ప్రభాతవార్త:*</u>

మండలంలోని గన్యానాయక్ తండాలో 16లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయితీభవనాన్ని దేవరకొండ శాసన సభ్యులు,నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులురమావత్ రవీంద్రకుమార్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం కృసి చేస్తుందన్నారు. తండాలను గ్రామ పంచాయితీలుగా మార్చిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌కు తక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో బాలరాజ్‌రెడ్డి,సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్ గౌడ్, రైతుబంధు అధ్యక్షులు కేసాని లింగారెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రమావత్ దస్రు నాయక్, జిల్లా నాయకులు అబ్బానబోయిన శ్రీను,స్థానిక సర్పంచ్ రమావత్ రాములు, మాజి సర్పంచులు లాలునాయక్,



శ్రీను,రావుల వెంకటయ్య, రమావత్ తులసీరాం, భీమ్‌సింగ్, బొడ్డుపల్లి కృష్ణ, బద్రు నాయక్, ముడవత్ పాండు , వెంకటేశ్, వీరస్వామి, జాగృ, తదితరులు పాల్గొన్నారు.

## ఆహార బదత్రపై శిక్షణ

<u>*నల్లగొండ కలెక్టరేట్,22 డిసెంబర్,ప్రభాతవార్త:*</u>



ఆహార పరిరక్షణ,పరిశుభ్రతను నిర్ధారించడానికి ఆహార పరిరక్షణ నిబంధనలు, విధానాలపై నల్లగొండ పట్టణంలోని కృతింగా రెస్టారెంట్‌లో 25మంది హోటల్ సిబ్బంది, యాజమాన్యానికి శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఫుడ్ సేఫ్టీ యాదాద్రి జోనల్ అసిస్టేంట్,ఫుడ్ కంట్రోలర్ వి. జ్యోతిర్మయి, నల్లగొండ ఫుడ్ సేఫ్టీ అధికారి పి. స్వాతి పాల్గొని పలు సూచనలు ఇచ్చారు. ఫుడ్ సేఫ్టీపై ఫాస్టక్ ట్రైనర్ చాగంటి ఆంజనేయులు,హోటల్ సిబ్బందికి యాజమాన్యానికి పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హోటల్ మేనేజర్లు బండ శ్రీకాంత్‌రెడ్డి, కిరణ్,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## మహాసభలను జయపద్రం చేయాలి

<u>*కేతేపల్లి,22డిసెంబర్,ప్రభాతవార్త:*</u>



ఖమ్మంలో ఈ నెల 29నుండి 31వరకు జరిగే తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర 3వ సభలను జయప్రదం చ ేయాలని మహాసభల పో స్టర్‌నుఆవిష్కరించారు.. డిసెంబర్ 29న భారీ ప్రదర్శన, బహిరంగ ప్రదర్శన జరుగనున్నట్లు తెలిపారు. సభకు కేరళ ముఖ్యమంత్రిపినరై విజయన్ ముఖ్య అతిధిగా విచ్చేస్తున్నారని కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాజు, ఆలకుంట్ల బాబు, గిరి, వెంకటేశ్వర్లు, నారాయణ, మారప్ప,తదితరులు ఉన్నారు.

## గిరిజన ఆశ్రమ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి



<u>*నల్లగొండ అర్బన్,22డిసెంబర్,ప్రభాతవార్త:*</u>

ప్రభుత్వ గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న తాత్కాలికఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడగు నాగార్జున డిమాండ్ చేశారు.గురువారం కలెక్టరేట్ ఎదుట నిర్వహించిన దీక్షల్లో ఆయన పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూగిరిజన సంక్షేమ పాఠశాలలో పనిచేస్తున్న తాత్కాలికఉద్యోగులను క్రమబద్ధీకరించడంతో పాటు వారికి అన్ని విధాల ప్రభుత్వ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులు యాదగిరి, నరసింహ్మా, ఉపాధ్యక్షుడు జయనాయకుడు జయసింగ్, ధర్మేంద్ర ,నాగరాజు, మీనా, భారతమ్మ, లక్ష్మి,జ్యోతి , సునీత, పార్వతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకుడు పర్వతాలుకు నివాళి

<u>*నల్లగొండ అర్బన్,22డిసెంబర్,ప్రభాతవార్త:*</u>

నల్లగొండ పట్టణం పాత బస్తీ హనుమాన్ నగర్‌కు చెందిన బిజెపి నాయకుడు గొుండెబోయిన పర్వతాలు ఇటీవల మృతిచెందగా ఆయ కటుంబ



సభ్యులు మల్లయ్య, వెంకన్నలను బిజెపి రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్ గౌడ్ గురువారం పరామర్శించి పర్వతాలుకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన వెంట పార్టీ నాయమకులు బలరాం, శేఖర్ ,మహేష్, కోటి, తదితరులు ఉన్నారు.

## రోడ్ల విస్తరణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కంచర్ల



<u>*నల్లగొండ అర్బన్,22డిసెంబర్,ప్రభాతవార్త:*</u>

నల్లగొండ పట్టనంలో జరగుతున్న రోడ్ల విస్తరణ పనులను నల్లగొండ శాసన సభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడు ్డ విస్తరణలో భాగంగా పట్టణ ప్రజలకు కొంత ఇబ్బంది కలుగుతున్నప్పటికి భవిష్యత్తు అవసరాల దృష్ట్యా ప్రజలు సహకరించాలన్నారు. పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంట మారగోని భవాని గణేష్ గౌడ్, వట్టిపల్లి శ్రీనివాస్, సికలంబట్ల బజరంగ్ ప్రసాద్, తదితరులు ఉన్నారు.

## టిడిపి సభ విజయవంతం

<u>*నల్లగొండ అర్బన్,22డిసెంబర్,ప్రభాతవార్త:*</u>

టి టిడిపి రాష్ట్ర అధ్యక్షులుకాసాని జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లాలో నిర్వహించిన భారీ బహిరంగ సభకు లక్షలాదిమంది విచ్చేసి విజయవంతం చేసినందుకునల్లగొండ టిడిపి పట్టణ అధ్యక్షుడు ఆకునూరి సత్యనారాయణ కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా గణిత దినోత్సవం

**అడవిదేవులపల్లి,22డిసెంబర్,ప్రభాతవార్త:**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవాన్ని గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్బాస్ అలీ, ఉపాధ్యాయులు శ్రీనివాసరామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.విద్యార్థులకు క్విజ్,వ్యాసరచన ,ముగ్గులు, పాటలపోటీలు నిర్వహించారు. అనంతరం వివిద పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు అబ్బాస్అలీ , గణిత ఉపాధ్యాయురాలు శోభ మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ గనితం పట్ల చేసిన కృషి , పరిశోధనలు , గణిత ప్రాముఖ్యతను విద్యార్థులకు



వివరించారు.గణితం పట్ల భయాలను తొలగించడానికి ప్రయత్నించారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు పార్వతి, కవిత, నీలిమ, అంకిరెడ్డి, ప్రవీణ, మునేశ్వరి, చంద్రకళ,హిమబిందు,లలిత, హుస్సేన్, సైదాచ సురేఖ, తదితరులుపాల్గొన్నారు.

# ఎద్దుగానుగ ఏర్పాటు

**కేతేపల్లి,22డిసెంబర్,ప్రభాతవార్త:**

రైతు దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని తుంగతుర్తి గ్రామం జానకిశ్రీనివాస్ వ్యవసాయ క్షేత్రంలో ఎద్దు గానుగను ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా రైతు కుటుంబ సభ్యులను కేతేపల్లి జివ వైవిధ్యకమిటి గురువారం సన్మానించారు.వీరు ఎద్దు గానుగతోపాటు ప్రకృతి వ్యవసాయం చేస్తూ దేశీయ వరి వంగడాలనుపండించడమే కాకుండా కూరగాయలు, చేపల చెరువును ఏర్పాటుచేసి నల్లొండజిల్లాలోనే ఎదు గానుగను మొదటిసారిగా ఏరా ్పటు చేసుకున్నారు. ప్రజలకు కల్తీలేని వంట నూనెలను అందించేందుకు కృషి చేస్తున్న జానకి శ్రీనివాస్ దంపతులను జీవ వైవిద్యకమిటి సభ్యులు, ప్రకృతి ప్రేమికుడు మిట్టపల్లి సురేష్గుప్తా,కేతేపల్లి ఎంపిడివో రమేష్ దీన్దయాళ్,ఎంపివో బాగ్యవతి,నరేష్లు అభినందించారు.

# 9వ రోజుకు చేరిర సివిల్ సప్లై హామాలీల నిరవదిక దీక్షలు

**చౌటుప్పల్, డిసెంబర్ 22 ప్రభాతవార్త**

పెంచిన కూలీ రేట్ల ఒప్పంద జిఓను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐటియుసి ఆద్వర్యంలో సివిల్ సప్లై హామాలీ యూనియన్ ఆధ్వర్యంలో హామాలీ కార్మికులు స్థానిక ఐఎంజి పాయింట్ వద్ద చేపట్టిన నివదిక సమ్మె దీక్షలు గురువారం నాటికి 9వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు పాపగళ్ల శంకరయ్య మాట్లాడుతూ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించేంత వరకు ప్రభుత్వంపై అంచెల వారిగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు. 14 రకాల నిత్యవసర సరుకులను అందజేస్తూ ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత పటిష్టవంతం చేయాలని, సొంత గోదాంలను నిర్మాచాలని, మంచినీటి, మరుగుదొడ్లు, విశ్రాంతి గదులు కట్టించాలని, యూనిఫాం టైలరింగ్ చార్జీలు రూ.1500లకు పెంచాలని డిమాండ్ చేశారు. పెంచిన రేట్లను వెంటనే అమలు చేస్తూ జిఓను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఏఐటియుసి హామాలీలు బోదుల




యాదయ్య, కాసోజు వెంకటయ్య, కొక్కు సైదులు, బోదుల లింగస్వామి, శ్రీకాంత్, శంకరయ్య, ఎండి.అబ్బాస్, మహేష్, కొరగోని ఈశ్వర్, ఇరిగి సంజీవ, పాపగల్ల లింగస్వామి, కొరగోని స్వామి, శ్రీకాంత్, ఎర్ర ధనమ్మ, టి.రాములు, దాసరి యాదయ్య తదితరులున్నారు.

# అంగన్వాడీ కేంద్రాలలో అక్షరాభ్యాసం

**అడవిదేవులపల్లి,22డిసెంబర్,ప్రభాతవార్త:**



అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులను చేర్పించి వారికి అక్షరాభ్యాసం చేస్తున్నట్టుఐసిడిఎస్ సూపర్వైజర్ నాగమణి తెలిపారు. మండల కేంద్రంలోని అంగన్వాడికేంద్రం 2లో చిన్నారులకు గురువారం అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగమణి చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు.అనంతరంఆమె మనువడి చేతులమీదుగా చిన్నారులకు పలకలు, హైస్కూల్ విద్యార్థులకు నోట్బుక్స్, పెన్నులు పంపిణి చేసి స్వీట్లు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా సమతుల్య, నాణ్యమై ఆహారంతో పాటు విద్య బోధిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ శోభ, కిషోర బాలికలు, చిన్నారుల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచు సొంత నిధులతో పంచాయతీ కార్మికులకు బీమా ప్రతాల అందజేత

**చౌటుప్పల్, డిసెంబర్ 22 ప్రభాతవార్త**

తపాలా శాఖ ద్వారా అందిస్తున్న బీమా పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని చిన్నకొండూరు సర్పంచు బక్క స్వప్న శ్రీనాధ్ అన్నారు. గురువారం గ్రామ పంచాయతీ కార్మికులకు తన సొంత నిధులతో చేసిన బీమా పత్రాలను ఆమె వారికి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రమాదవశాత్తు ప్రమాదం సంభవిస్తే కుటుంబానికి ఒక్క సారిగా ఆదాయం కోల్పోకుండా రూ.10 లక్షల బీమా వర్తింపజేసే విధంగా ఈ పథకం పనిచేస్తుందన్నారు. ఏడాదికి రూ.399ల ప్రీమియం చెల్లించాలన్నారు. ప్రతి ఒక్కరు ఈ పథకంను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి టి.సురేష్కుమార్, బక్క



శ్రీనాధ్, గరిశె శంకర్, మాంద్ర శ్రీను, ఈసం పెంటయ్య, ఈసం రమేష్, చెక్క ప్రమీల, బక్క అండాలు, చింతల సుగుణమ్మ తదితరులున్నారు.

# బాలల హక్కులను పరిరక్షించాలి

**చండూరు,22డిసెంబర్,ప్రభాతవార్త:**

బాలల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పుల్లెంల గ్రామ వైస్ ఎంపిపి మందడి నరసింహారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పుల్లెంల గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బాలల హక్కుల పరిరక్షణ కమిటితోకలిసి పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలకార్మికవ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొబ్బల సంద్యారాణి, ఉప సర్పంచ్ బోయపల్లి సుగుణ, సంఘబంధం అధ్యక్షులు పోలే ముత్తమ్మ, వివికె.లక్ష్మి, హెచ్ఎం. చంద్రయ్య, అంగన్వాడీ సూపర్వైజర్ శివేష, గ్రామ కార్యదర్శి ప్రభువర్ధన్రెడ్డి, పాల్వియి ధనలోక్ష్మి, లక్ష్మమ్మ, గుండు ధనలక్ష్మి, ఏఎన్ఎం ప్రకాశమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# అన్నపూర్ణేశ్వరీ ఆశ్రమం ఆద్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

**సంస్థాన్నారాయణపురం, డిసెంబర్ 22 ప్రభాతవార్త**



సంస్థాన్నారాయణపురం మండలంలో కామినేని వైద్య సిబ్బందికి అన్నపూర్ణేశ్వరి ఆశ్రమం ఆధ్వర్యంలో నారాయణపురంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కామినేని వైద్యులు డా॥క్రాంతి, నిఖిల్, దీపిక, విష్ణు, వి.సతీష్, శేఖర్, నరేష్, నర్సింగ్రావు, సుప్రియ, సంగీతలు ఉచిత వైద్య పరీక్షలను నిర్వహించి వారికి సమకూర్చిన మందులను అందజేశారు. కార్యక్రమంలో తెలంగాణ బిక్షం, సికిలమెట్ల ప్రభాకర్, విడెం సాయి, ఏపూరి మహేష్, శశికాంత్, శంకర్, కొండ రవి తదితరులున్నారు.

# నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు

**ప్రభాతవార్త ప్రతినిధి సూర్యాపేట**

సూర్యాపేట జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులు జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం అధ్వర్యంలో ప్రైవేటు కంపెనీల ద్వారా మిని జాబ్ మేళా నిర్వహించనున్నారు. సుకృతి ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ ప్రైవేటు కంపెనీ యందు మార్కెటింగ ఎక్జిక్యూటివ్స్ 300 ఖాళీలు కలవు. జీతం నెలకు రూ.12వేలు మరియు ఇన్సెంటీవ్స్,టి.ఎ చెల్లించడబడును.ఇట్టి పోస్టుకు పదవ తరగతి నుంచి డిగ్రీవరకు చదివి, వయసు 18 నుంచి 30సంవత్సరాలు కలిగిన వారు అర్హులు. ధ్రువంత్ సొల్యూషన్స్ యందు టెలీ మార్కెటింగ్ ఎక్జిక్యూటివ్స్ 90 ఖాళీలు కలవు. జీతం నెలకు రూ.9వేల నుంచి 15వేల వరకు మరియు ఇన్సెంటివేస్ ఇవ్వబడును.ఇట్టి పోస్టుకు పదవ తరగతి నుంచి పిజి వరకు చదివి, వయసు 18 సం॥రములు నుండి 28 సం॥రములు కలిగి ఉన్న స్త్రీ,పురుషులు అర్హులు. హోటల్ 7 యందు వెయిటర్, క్లీనర్ మరియు స్వీపర్ మొత్తం 50 ఖాళీలు కలవు. ఇట్టి పోస్టు లకు జీతం గవర్నమెంట్ నామ్స్ ప్రకారం ఇవ్వబడును. ఆసక్తి కలిగిన వారు తేదీ: 24.12.2022 శనివారము రోజున ఉదయం 11 గంటలకు ఒరిజనల్ సర్టిఫికేట్స్, ఒక జెరాక్స్ కాపీ, ఒక పాస్ ఫోటోతో జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం, రూమ్ నెం:23, ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ కార్యాలయం, దురాజపల్లీ యందు హాజరుకావాలని జిల్లా ఉపాధిక కల్పన అధికారి ఎస్.మాధవరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

# కొనసాగుతున్న అయ్యప్ప భక్తులకు నిత్య అన్నదానం

**చౌటుప్పల్, డిసెంబర్ 22 ప్రభాతవార్త**



శ్రీశ్రీశ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా గురువారం నాంపల్లి రమేష్-సంఘీత దంపతులు మరియు వర్కాల భాలసుబ్రమాణ్యం-డా॥ఉమామహేశ్వరీల దంపతుల కుమారుడు దేవాన్ష జన్మదినం సందర్భంగా అయ్యప్ప భక్తులకు అన్నదానం చేశారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఆలయ చైర్మన్ బొబ్బిళ్ల మురళి గురుస్వామి, చింతల సాయిలు, తూర్పాటి శంకర్, కాంశెట్టి భాస్కర్గుప్తా, దేవరపల్లి గోవర్ధన్రెడ్డి, వెంకట్రెడ్డి, ముత్యాల ప్రబాకర్రెడ్డి, పెద్దగోని రమేష్, మెండె మల్లేశం, తాడూరి పరమేష్, ఉప్పు ఆంజనేయులు, మలిగె శ్రీను, జెల్లా మురళి, సామ్రాట్, బొడ్డు రాజేందర్రెడ్డి, బత్తుల స్వామి, బండమీది మల్లేశం, కందుల వెంకటేశం, శివ, అఖిల్, సుక్క సుదర్శన్, చింతల సుధాకర్రెడ్డి, డా॥అనిల్, గంట నాగరాజు, ఉప్పు ఆంజనేయులు, ఆలె నాగరాజు, పాండు, శివ, అనిల్ తదిరులున్నారు.

# సబ్స్టేషన్ ముందు జనగాం రైతుల ధర్నా

**సంస్థాన్నారాయణపురం, డిసెంబర్ 22 ప్రభాతవార్త**

సంస్థాన్నారాయణపురం మండలం జనగాం గ్రామంలో వ్యవసాయ బావులకు నాన్యమైన విద్యుత్ సరఫరా చేయడం లేనది ఆరోపిస్తూ గురువారం జనగాం గ్రామంలోని సబ్స్టేషన్ ముందు రైతులు ధర్నా నిర్వహించారు. ధర్నా అనంతరం ఎఇకి పలు సమస్యలపై వినతిపత్రాలను అందజేశారు. పెద్ద సంఖ్యలో రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో గ్రామాలకు మహర్ధశ



చిట్యాల రూరల్, డిసెంబర్ 22 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు మహర్దశ కలుగుతుందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. గురువారం మండలంలోని నేరడ గ్రామంలో రూ. 20 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను, రూ. 23 లక్షల వ్యయంతో తాళ్లవెల్లంల గ్రామంలో మన ఊరు మన బడి కార్యక్రమం, సీసీ కెమెరాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో ప్రగతి విప్లవం కొనసాగుతుందన్నారు. నకిరేకల్ నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో పాలకుల చేతుల్లో గ్రామాలు, పట్టణాలు నిరాధరణకు, నిర్లక్ష్యానికి గురయ్యాయన్నారు. కరెంట్, నీళ్ల లేక లోవోల్టేజి సమస్యలు, పవర్ హాలిడేస్‌తో ఇబ్బందులు ఎదుర్కొన్నామన్నారు. టిఆర్ఎస్ పాలనలో క్రమక్రమంగా అభివృద్ధి చెందుతున్నామన్నారు. అన్ని గ్రామాల్లో మౌళిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఎనిమిదేళ్ల టిఆర్ఎస్ పాలనలో ఎన్నో సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి గ్రామాలను అభివృద్ధి చేసుకున్నామన్నారు. కనీవిని ఎరుగని రీతిలో తెలంగాణలో అభివృద్ధి సాధించుకున్నామన్నారు. దేశ సంపదను కొల్లగొడుతున్న బిజెపిని ఎదుర్కొనేందుకు జాతీయ రాజకీయాల్లో బిఆర్ఎస్ పార్టీని స్థాపించడం, ఎన్నికల సంఘం ఆమోదం తెలిపిందన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఎదుగుదలను చూసి ఓర్వలేక తెలంగాణకు హక్కుగా రావాల్సిన నిధులు ఇవ్వకుండా కావాలని ఇబ్బందులు పెడుతున్నారన్నారు. సీఎం కెసిఆర్ దేశ రాజకీయాల్లో కీలక భూమిక పోషించాలని దేశ ప్రజలందరూ కోరుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సుంకరి ధనమ్మ యాదగిరిగౌడ్, వైస్ ఎంపిపి అలివేలు రాంరెడ్డి, సర్పంచ్ దుబ్బాక శోభ వెంకట్‌రెడ్డి, జనగాం రవీందర్‌గౌడ్, ఎంపిటిసి వడ్డేపల్లి లక్ష్మయ్య, ఎంతవో కూకట్ల నర్సింహ, మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, సింగిల్‌విండో చైర్మన్ రుద్రారపు భిక్షం, ఉయ్యాల సత్యయ్యగౌడ్, సుంకరి యాదగిరిగౌడ్, జనగాం నరసింహగౌడ్, నకిరేకంటి శివ, జోగు చంద్రమౌళి పాల్గొన్నారు.

## క్రిస్మస్ కానుకలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

ఆలేరుటౌన్, డిసెంబర్ 22 ప్రభాతవార్త



క్రిస్మస్ పర్వదినాన్ని సందర్భంగా పేద క్రైస్తవులకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన కొత్త దుస్తులను (క్రిస్మస్ కానుకలు) గురువారం ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి పంపిణీ చేశారు.పట్టణంలోని వైఎస్ఎస్ గార్డెన్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, మూటకొండూరు జడ్పీటీసీ పల్లా వెంకట్ రెడ్డి, తోటకురి అనురాధ, ఎంపీపీ పైల ఇందిరా, మోత్కూర్ ఎంపీపీ అమరావతి పాల్గొన్నారు. అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గానికి రూ.2లక్షలతో క్రిస్మస్ కానుకలను కెసిఆర్ ప్రభుత్వం అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. అన్ని మతాల వారిని గౌరవిస్తూ ప్రభుత్వపరంగా పండుగలు నిర్వహిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కి దక్కిందన్నారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ రామకృష్ణ, మున్సిపల్ కమిషనర్ మారుతీ ప్రసాద్,కోఆప్షన్ మెంబర్ బ్యూలా రాణి, బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్,అన్నందం, ఆడెపు బాలస్వామి, పత్తి వెంకటేష్, ఆలేటి అనిల్, ముద్దిగొండ శ్రీకాంత్, ఎండీ ఫయాజ్ పాల్గొన్నారు.

## బిజెపికి రైతులు గుణపాఠం చెప్తారు : ఎమ్మెల్యే

ఆలేరుటౌన్, డిసెంబర్ 22 ప్రభాతవార్త



బీజేపీకి రైతులు గుణపాఠం చెప్తారు అని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో సునీత మాట్లాడుతూ. రాష్ట్రంలో ఉపాధి హామీ పనులపై దుష్ప్రచారానికి వ్యతిరేకంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో శుక్రవారం చేసే ఆందోళన కార్యక్రమాలకు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా రైతులకు బావుల వద్ద వడ్లు ఎండ బెట్టుకోవడానికి కల్లాలు ఏర్పాటు చేసుకుంటే కేంద్రం బిల్లులు ఇవ్వను అనడం, తెలంగాణ రైతులపై కుట్ర పెట్టుకోవడం ఏంటి అని విమర్శించారు. బావి మోటార్లకు మీటర్లు పెట్టడం వల్ల కేంద్రం రైతుల కడుపు కొడుతుందని గతంలో బిఆర్ఎస్ ఉపాధిహామీ పథకాన్ని వ్యవసాయనికి అనుసంధానం చేయాలని చెప్పిన కేంద్రం పట్టించు కోలేదన్నారు. వీటన్నిటికి నిరసనగాకేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి నిరసనగా ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య,మూట కొండూరు జడ్పీటీసీ పల్లా వెంకట్ రెడ్డి, బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, కౌన్సిలర్ బేతి రాములు, మోర్తాల రమణ రెడ్డి, పత్తి వెంకటేష్, ఆలేటి అనిల్, ఆడెపు బాలస్వామి, చీమ్మి శివ మల్లు, ముదిగొండ శ్రీకాంత్, ఎండీ ఫయాజ్ పాల్గొన్నారు.

## విద్యుత్‌షాక్‌తో మహిళ మృతి

తుంగతుర్తి, డిసెంబర్ 22 ప్రభాతవార్త

విద్యుత్ షాక్‌తో ప్రమాదవశాత్తు మహిళ మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని తూర్పు గూడ గ్రామంలో బుధవారం రాత్రి చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై డానియల్ తెలిపిన వివరాల ప్రకారం తూర్పు గూడెం గ్రామానికి చెందిన సముద్రాల మంగమ్మ(45) తన వ్యవసాయ పనుల నిమిత్తము పొలం దగ్గరికి వెళ్లి ఇంటికి రాగా వంటింట్లో ఉన్న రేకుల పైకప్పుకు టిఫిన్ బాక్స్ తగిలించింది.ఈ క్రమంలో టిఫిన్ బాక్స్ అందుకునే సమయంలో రేకులకు విద్యుత్తు ప్రవహించడంతో విద్యుత్ షాక్కు గురై అక్కడ కుప్పకూలింది. దీంతో ఆమెను మెరుగైన చికిత్స నిమిత్తం సూర్యాపేట ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మరణించిందని తెలిపారు. మృతురాలికి ఒక కుమారుడు కలడు. మృతురాలి భర్త సముద్రాల లక్ష్మయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తము ఆస్పత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రమాదకరంగా రహదారులు

మోతె, డిసెంబర్ 22 ప్రభాతవార్త

మండలంలోని విభలాపురం, కర్కాయలగూడెం,ఉర్లుగొండ, సర్వారం, రాయికుంట తండాకు వెళ్ళు ప్రధాన రహదారులు గుంతల మయంగా మారాయి. దీంతో తరచూ వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్న అధికారులు చూచి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. రహదారులపై రైతులు గుంతలు తవ్వి పైపులైను అమరుస్తున్న పట్టించుకోకపోవడంతో భారీ స్థాయిలో గుంతలు ఏర్పడ్డాయి. ఉర్లుగొండ గ్రామం నుంచి ఆత్మకూరు మండలం కు , తిరుమలాయపాలెం మండలంకు తరచూ వివిధ గ్రామాల నుంచి ప్రయాణికులు ప్రయాణిస్తుంటారు. ఇరు మండలాలకు ఈ రహదారి దగ్గరగా ఉండడంతో వేరే గత్యంతరం లేక తప్పని పరిస్థితుల్లో ప్రయాణించాల్సి వస్తుందని పలువురు వాహనదారులు వాపోతున్నారు. ఈ రహదారులకు ఇరువైపుల పొలాల నుంచి నీరు ప్రయాణిస్తున్నదంతో భారీ వాహనాలు ,ఇసుక ట్రాక్టర్లు వెళ్లి గుంతలు ఏర్పడ్డాయి. ఇకనైనా అధికారులు స్పందించి తక్షణమే రహదారులకు మరమ్మతులు చేపట్టాలని రైతులకు అవగాహన కల్పించి రహదారులు తవ్వకుండ చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## నేడు మండలానికి ఎమ్మెల్యే రాక

శాలిగౌరారం, డిసెంబర్ 22 ప్రభాతవార్త

తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ నేడు మండలంలో పర్యటించనున్నట్లు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అయితగోని వెంకన్నగౌడ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని మాదారం గ్రామ బిసి సెల్ అధ్యక్షుడు అనంతుల సత్యనారాయణను, తుడిమిడి గ్రామంలోని ఆలేటి శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శించి అనంతరం గురజాల సర్పంచ్ గుండా శ్రీనివాస్ అనసూర్యమ్మ దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.

## నేడు బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా

నల్లగొండ టౌన్, డిసెంబర్ 22 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నిధులను గ్రామపంచాయితీలకు విడుదల చేయకుండా వివక్ష చూపడంతో పాటు రాష్ట్రంపై కేంద్ర ప్రభుత్వ వివక్షతను నిరసిస్తూ శుక్రవారం పట్టణంలోని గడియారం సెంటర్‌లో ధర్నా నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి తెలిపారు. గురువారం ధర్నా నిర్వహించనున్న ప్రాంతాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. ఉపాధి హామీ ద్వారా రైతు కల్లాలకు ఉపయోగించిన నిధులను వెనక్కి ఇవ్వాలనే కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించనున్నామన్నారు. ఈ ధర్నాలో జిల్లా ముఖ్య నాయకులు, శాసనమండలి సభ్యులు, ఎమ్మెల్యేలు, అధికార ప్రతినిధులు, పార్టీ ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు.

## జాతీయ సబ్ జూనియర్ బాలికల కబడ్డీ జట్టుకు ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థినులు

నిడమనూరు, డిసెంబర్ 22 ప్రభాతవార్త

ఈ నెల 27, 28, 29 తేదీలలో జార్ఖండ్ రాష్ట్రంలో జరగనున్న జాతీయ సబ్ జూనియర్ బాలికల కబడ్డి పోటీలలో పాల్గొననున్న తెలంగాణ రాష్ట్ర కబడ్డి జట్టుకు నిడమనూరు మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న షేక్ ఆయేషా, నాదెండ్ల కీర్తిలు ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థినిలను ఫిజికల్ డైరెక్టర్ బెజవాడ గిరి, వరప్రసాద్‌లను పాఠశాల ప్రిన్సిపాల్ రంజిత, అధ్యాపకులు అభినందించారు.

## విద్యార్థుల క్షేత్ర పర్యటన

నడిగూడెం, డిసెంబర్ 22 ప్రభాతవార్త



స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు గురువారం క్షేత్ర పర్యటన నిర్వహించారు. రైతుల వ్యవసాయ పొలాల్లో నాట్లు వేసే విధానాన్ని పరిశీలించారు. వరి సాగులో రైతులు అనుసరించే వ్యవసాయ పద్ధతులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు వరి నాట్లు వేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రజిని, సాయమ్మ, స్వాతి, సిహెచ్. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు

అనంతగిరి, డిసెంబర్ 22 ప్రభాతవార్త

మండలంలోని అనంతగిరి, త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అదనపు గదుల నిర్మాణానికి రూ. 24 లక్షలు నిధులు మంజూరు చేయించిన నల్లగొండ ఎంపి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాసరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. పవర్ ఫైనాన్స్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, కేంద్ర ప్రభుత్వ సంస్థ నుండి హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాల అభివృద్ధి కోసం సిఎస్ఆర్ నిధుల కోసం ఎంపి అభ్యర్థించడంతో 38 పనులకు గాను రూ.5.77 కోట్లు నిధులు మంజూరైనట్లు ఆయన తెలిపారు.

## ఘనంగా గ్రాండ్ సెమీ క్రిస్మస్ వేడుకలు

పెన్‌పహాడ్, డిసెంబర్ 22 ప్రభాతవార్త

మండల పరిధిలోని లింగాల గ్రామంలో బుధవారం రాత్రి గ్రామానికి చెందిన చలిగంటి పుల్లయ్య-స్వప్నల గృహంలో ఏర్పాటు చేసిన గ్రాండ్ సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈసందర్భంగా స్థానిక పాస్టర్ రెవరెండ్ పి.ఇమ్మానియేల్ పాల్గొని మాట్లాడుతూ లోకంలోని ప్రజలందరినీ రక్షించడానికి జన్మించాడని అన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి ప్రేమ విందు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన క్యాండిల్ లైట్ సర్వీస్ పలువురిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు గాబ్రియేల్, శ్రీను, అంజి, రాజు, సైదులు, కొర్నెలి, దానియేలు, వంశీకృష్ణ, సంధ్య, ధనమ్మ, సరిత, శ్రీలేఖ, అరుణ, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు రూ. 5.77 కోట్లు సిఎస్ఆర్ నిధులు మంజూరు

## ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విన్నపం మేరకు నిధులు విడుదల

*నడిగూడెం, డిసెంబర్ 22 ప్రభాతవార్త*

నల్లగొండ ఎంపి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో అభివృద్ది పనులు చేపట్టేందుకు గాను నిధులు మంజూరు చేయాలని పవర్ ఫైనాన్స్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ న్యూఢిల్లీకి విన్నవించారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ నుండి ఈ రెండు నియోజకవర్గాల్లో ఆయన అభ్యర్థన మేరకు 38 అభివృద్ది పనులు చేపట్టేందుకు కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ(సిఎస్ఆర్) నిధులు రూ. 5.77 కోట్లు మంజూరయ్యాయి. హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని మఠంపల్లి, మేళ్లచెరువు, లింగగిరి, గరిడేపల్లి, నేరేడుచర్ల, కల్మల్‌చెరువు, పెంచికల్‌దిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు అదనపు గదులు మంజూరయ్యాయి. ఒక్కొక్క ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రూ. 12 లక్షల చొప్పున రూ. 84 లక్షలు నిధులు మంజూరైనట్లు ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. కోదాడ నియోజకవర్గంలోని చిలుకూరు, కాపుగల్లు, అనంతగిరి, కోదాడ అర్బన్, త్రిపురవరం, రేపాల, మునగాల, మోతె ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు అదనపు గదుల



నిర్మాణంలో భాగంగా ఒక్కొక్క ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రూ. 12 లక్షల చొప్పున రూ. 96 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. మేళ్లచెరువు మండల కేంద్రంలో 8 అంగన్‌వాడీ కేంద్రాలకు ఒక్కొక్క భవనానికి రూ. 13 లక్షల చొప్పున రూ. 1.04 కోట్లు నిధులు మంజూరయ్యాయి. మఠంపల్లి మండలం వర్దాపురం, కాలువపల్లి తండా, కొత్త దొనబండతండా, చింతలపాలెం మండలంలోని ఎర్రకుంట తండా, హుజూర్‌నగర్ పట్టణంలోని 15వ, గోవిందాపురంలో 1వ, మాధరాయనిగూడెంలో 1వ అంగన్‌వాడీ కేంద్రాలకు ఒక్కొక్క భవన నిర్మాణానికి రూ. 13 లక్షలు నిధులు మంజూరయ్యాయి. 16 అంగన్‌వాడీ భవనాలకు రూ. 2.08 కోట్ల నిధులు విడుదలైనట్లు పేర్కొన్నారు. హుజూర్‌నగర్ పట్టణంలోని జడ్పీహెచ్ఎస్‌కు రెండు అదనపు తరగతి గదులు, మరో రెండు మరుగుదొడ్ల నిర్మాణానికి రూ. 54 లక్షలు మంజూరయ్యాయి. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో రెండు మరుగుదొడ్ల నిర్మాణానికి రూ. 7 లక్షలు, గోవిందాపురంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అదనపు గది, రెండు మరుగుదొడ్ల నిర్మాణానికి రూ. 19 లక్షల నిధులు మంజూరయ్యాయి. మేళ్లచెరువు మండలంలోని కందిబండ జడ్పీహెచ్ఎస్‌లో రెండు అదనపు తరగతి గదులు, రెండు మరుగుదొడ్ల నిర్మాణానికి రూ. 47 లక్షలు, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో అదనపు తరగతి గది నిర్మాణానికి రూ. 12 లక్షలు నిధులు మంజూరయ్యాయి. మఠంపల్లి మండలం కాలువపల్లి తండా గ్రామపంచాయితీ భవన నిర్మాణానికి రూ. 25 లక్షలు, కొత్త దొనబండ తండా గ్రామపంచాయితీ భవన నిర్మాణానికి రూ. 25 లక్షలు మంజూరైనట్లు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. రెండు నియోజకవర్గాల్లో పెద్ద మొత్తంలో అభివృద్ది నిధులు మంజూరు చేయించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# జాతీయ స్థాయిలో కోదాడ చిన్నారుల ప్రతిభ

*కోదాడ టౌన్, డిసెంబర్ 22 ప్రభాతవార్త*



భారత జాతీయ కళలు, సాంస్కృతిక వారసత్వ సంస్థ జాతీయ స్థాయిలో హెరిటేజ్ క్విజ్‌ను ఢిల్లీలోని ప్రధాన కార్యాలయంలో నిర్వహించారు. పాఠశాల స్థాయిలో 8, 9, 10 తరగతుల విద్యార్థులకు భారతదేశ చరిత్ర, సంస్కృతిల మీద అవగాహన కలిగించేందుకు సంస్థ హెరిటేజ్ క్విజ్‌ను ప్రతి ఏటా నిర్వహిస్తుంది. ఈ పోటీలకు దేశవ్యాప్తంగా ఆయా రాష్ట్ర స్థాయి పోటీల్లో గెలిచిన 21 జట్లు పాల్గొన్నాయి. తెలంగాణ రాష్ట్ర పోటీల్లో నెగ్గి తెలంగాణకు ప్రాతినిధ్యం వహిస్తున్న స్థానిక తేజ విద్యాలయకు చెందిన 10వ తరగతి విద్యార్థులు తిప్పన అభిరాంరెడ్డి, రావులపెంట జశ్వంత్‌లు ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయిలో నాలుగవ స్థానం సాధించారు. ఈ పోటీలలో ఉత్తరప్రదేశ్‌కు చెందిన వారణాసి పాఠశాల ఆర్యన్ ఇంటర్నేషనల్ విద్యార్థులు ప్రథమ బహుమతి సాధించారు. విద్యార్థులకు ఇంటాక్ ఛైర్మన్ మేజర్ జనరల్(రిటైర్డ్) ఎల్‌కె గుప్తా, జాతీయ కన్వీనర్ నీలిమ, కార్యదర్శి సిటి మిశ్రా, సర్టిఫికేట్లు, బహుమతులను అందజేశారు. కోదాడ పట్టణ, తెలంగాణ రాష్ట్ర ఖ్యాతిని జాతీయ స్థాయిలో నిలిపినందుకు పాఠశాల ప్రిన్సిపాల్ రమా సోమిరెడ్డి విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

# ప్రభుత్వం అన్ని రకాల పండుగలను అధికారకంగా నిర్వహిస్తుంది

*నల్లగొండ టౌన్, డిసెంబర్ 22 ప్రభాతవార్త*

అన్ని మతాల పండుగలను రాష్ట్ర ప్రభుత్వమే అన్ని మతాలను సమదృష్టితో చూస్తూ పండుగలను అధికారకంగా నిర్వహిస్తుందని, ఇందులో భాగంగానే ఆయా మతాల్లోని పేదవారికి దుస్తులను కానుకలుగా అందిస్తూ విందులను కూడా ఏర్పాటు చేస్తుందని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి పేర్కొన్నారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా పేద క్రైస్తవులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున చేపట్టిన దుస్తుల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన గురువారం జిల్లా కేంద్రంలోని చిన్న వెంకటరెడ్డి ఫంక్షన్ హాల్‌లో ప్రారంభించారు. నియోజకవర్గంలోని నల్లగొండ, తిప్పర్తి, కనగల్ మండలాల్లోని పేద క్రైస్తవులకు దుస్తులు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మైనార్టీ కార్పోరేషన్ ద్వారా రుణాలు అందిస్తుందని తెలిపారు. పేదలు కూడా క్రిస్మస్ పండుగను సంతోషంగా జరుపుకునేలా కొత్త దుస్తులు అందిస్తున్నామని, అన్ని మతాల వారు తమ తమ పండుగలను సంతోషంగా జరుపుకోవాలన్నదే ప్రభుత్వ అభిమతమన్నారు. అందరి అభ్యున్నతికి కాంక్షిస్తూ అన్ని మతాలను ఐక్యం చేస్తూ సోదరభావంతో మెలిగేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఈ సందర్భంగా ఆయా క్రిస్మస్ కేక్‌లను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ



కార్యక్రమంలో అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు, ఆర్డీవో జయచంద్రారెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ మందడి సైదిరెడ్డి, గ్రంధాలయ ఛైర్మన్ రేగట్ట మల్లికార్జున్‌రెడ్డి, మాజీ ఛైర్మన్ రేకల భద్రాద్రి, జడ్పీ కోఆప్షన్ మెంబర్ తీగల జాన్‌శాస్త్రీ, తహసీల్దార్లు నాగార్జురెడ్డి, కృష్ణయ్య, అభిమన్యు శ్రీనివాస్, పసునూరి శ్రీను, ఎడ్ల శ్రీను, గోగుల శ్రీనివాస్, మత పెద్దలు పాల్గొన్నారు.

# కొత్త ఓటర్ల నమోదును పరిశీలించిన ఎలక్షన్ అబ్జర్వర్ విజేత్ర, ఆర్డీవో

*చింతపల్లి డిసెంబర్ 22 ప్రభాతవార్త*



చింతపల్లి మండలకేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ఎలక్షన్ అబ్జర్వర్ ఐఎ ఎస్ అధికారిణి విజేత్ర గురువారం ఏర్పాటు చేసి ఓటర్ల నమోదు విషయమై క్షుణంగాపరిశీలించారు. ఎస్ఎస్ ఆర్‌లో వచ్చిన ఫారం -6, కొత్త ఓటర్ల దరఖాస్తులు ఫారం -7, మరణించి, వివాహం చేసుకొని, శాశ్వతంగా గ్రామం నుండి వెళ్లిపోయిన ఓటర్ల దరఖాస్తులను పరిశీలించారు. అదేవిధంగా గ్రామంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడికి ఓటు హక్కును కల్పించడం జరిగిందని, ఆ విషయాలను ఫారం-7లో ఉన్న ప్రతి వ్యక్తి తాలుకా విషయాలను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీఆర్‌వో, ఆర్డీవో, తహసిల్దార్ విశాలాక్షి, జిల్లా ఎలక్షన్ బ్రాంచ్ ఆఫీసర్, డిప్యూటీ తహసిల్దార్, ఆర్ఐ యాదయ్యగౌడ్, వివిధ గ్రామాల బిఎల్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్‌రూం ఇండ్ల పంపిణి

*భూదాన్‌పోచంపల్లి రూరల్, డిసెంబర్ 22 ప్రభాతవార్త :*

మండల పరిధిలోని జిబ్లక్‌పల్లి గ్రామంలో డబుల్‌బెడ్‌రూం ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఎంపికపై గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపిపి మాడుగుల ప్రభాకర్‌రెడ్డి, అడీషనల్ పీడీ నాగిరెడ్డి హాజరయ్యారు. తహశీల్దార్ దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఎంపిక కోసం ఎంఆర్ఓ వీరాబాయి విచారణ నిర్వహించి అర్హులైన జాబితా, అనర్హుల జాబితా రూపొందించారు. 36 ఇండ్లకుగాను 46 మంది దరఖాస్తు చేసుకోగా 28 మందిని గ్రామ సభ ద్వారా అర్హులుగా ప్రకటించడం జరిగిందని, మిగతా ఎనిమిది ఇండ్ల కోసం గ్రామంలో మరోసారి గ్రామసభ నిర్వహించి మిగతా వారిని ఎంపిక చేయడం జరుగుతుని వివరించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ పారదర్శకంగా విచారణ చేసి అర్హులైన వారికి డబుల్‌బెడ్‌రూం ఇండ్లను అందించే ఏర్పాటు చేస్తున్నామని భారత దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయలేని విధంగా పేదలకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు కట్టించి లబ్ధిదారులను ఎంపిక చేసి పార్టీలకు అతీతంగా పేదవాడికి ఇల్లు చెందే విధంగా నియమాలు నిరూపొందించం గర్వించదగ్గ విషయమని అన్నారు. ఇండ్ల నిర్మాణం కోసం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి చేసిన కృషి ఎంతో ఉందని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి పాక వెంకటేశ్ యాదవ్, సర్పంచ్ చిన్నల్లచ్చి లింగస్వామి, ఎంపిటిసి రావుల శ్రీదేవి, పిఎసిఎస్ ఛైర్మన్ అందెల




లింగం యాదవ్, ఉపసర్పంచ్ ఆర్ల లింగస్వామి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాటి సుధాకర్‌రెడ్డి, ఎంఆర్ఐ వెంకట్‌రెడ్డి, భువనగిరి మార్కెట్ కమిటి డైరెక్టర్ పగిళ్ల సుధాకర్‌రెడ్డి, వార్డు మెంబర్లు ముమ్ముడి నర్సింహచారి, కాసం మహేష్, కాసోజు అంజమ్మ, ఉప్పునూతన శ్రీలత, తంగడిపల్లి కిష్టయ్య, లక్ష్మి, యాదయ్య, శోభ, వెంకటేశ్, జంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమల్లో ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి :ఆర్డిఓ

*చౌటుప్పల్, డిసెంబర్ 22 ప్రభాతవార్త*



పరిశ్రమల్లో ప్రమాదాలపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని చౌటుప్పల్ ఆర్డిఓ కె.వెంకట ఉపేందర్‌రెడ్డి, ఎన్‌డిఆర్‌ఎఫ్ ఎసిపి దామోదర్ సింగ్‌లు అన్నారు. చౌటుప్పల్‌లోని దివీస్ పరిశ్రమ ఆవరణలో గురువారం జాతీయ విపత్తుల ప్రతిస్పందన దళం సిబ్బంది, దివీస్ పరిశ్రమలోని కార్మికులకు, సిబ్బందికి ప్రమాదాలు, అనుకోకుండా ప్రమాదాలు చోటు చేసుకున్న సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, కెమికల్ లీకేజీ అయిన సమయాల్లో తీసుకోవాల్సి న జాగ్రత్తలు, కెమికల్‌లను ఎలా అరికట్టాలి అన్న అంశాలపై మాక్ ఎక్సర్‌సైజ్ ద్వారా అవగాహన, శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పల్‌రెడ్డి శ్యామ్‌సుందర్‌రెడ్డి, పర్యావరణ జనరల్ మేనేజర్ బాలకిషోర్, జిల్లా అసిస్టెంట్ ఫైర్ ఆఫీసర్ అశోక్, డిప్యూటీ చీఫ్ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ కెవి.శ్రీదేవి, మున్సిపల్ ఇంచార్జీ కమిషనర్ భాస్కర్‌రెడ్డి, పరిశ్రమల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ భారతి, పోలీస్ ఇన్స్‌పెక్టర్ మల్లికార్జున్‌రెడ్డి తదితరులున్నారు.

# మున్సిపాలిటీల అభివృద్ధికి ప్రాధాన్యత

## ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్

*దేవరకొండ, డిసెంబర్ 22 ప్రభాతవార్త*

తెలంగాణ ప్రభుత్వం మున్సిపాలిటీల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు, గురువారం దేవరకొండ పట్టణంలో 11వ వార్డులో రూ .3 లక్షలతో చేపడుతున్న సిసి రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి మాట్లాడారు, పట్టణంలో మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేస్తానని తెలిపారు, దేశంలో తెలంగాణ అభివృద్ధిలో ఆదర్శప్రాయంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆల్లంపల్లి నరసింహ, రైతుబంధు అధ్యక్షుడు శిరందాసు కృష్ణయ్య, కమిషనర్ వెంకటయ్య, బిఆర్ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు తదితరులు ఉన్నారు.